# బలగం BALAGAM TV

BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com

హైదరాబాద్ ఆదివారం 17 మే 2026 | www.balagamtv.com | పేజీలు 5


## నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో మహిళా లెక్చరర్ అరెస్ట్

బలగం టీవీ, న్యూఢిల్లీ బ్యూరో

నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సీబీఐ శనివారం బయాలజీ మహిళా లెక్చరర్ మనీషా గురునాథ్ మంధరేను అరెస్టు చేసింది. పరీక్షల నిర్వహణ బాధ్యతలు చేపట్టే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)కు చెందిన ప్రశ్నాపత్రాల రూపకల్పన కమిటీలో సభ్యురాలిగా ఉన్న ఆమె నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కీలక పాత్ర పోషించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఒక్కరోజు క్రితం ఈ కేసులో అరెస్టైన పుణేకు చెందిన కెమిస్ట్రీ ప్రొఫెసర్ పి.వి. కులకర్ణిను విచారించే క్రమంలో మంధరే పాత్ర వెలుగులోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే ఈ కేసులో కులకర్ణి ప్రధాన సూత్రధారిగా గుర్తించబడగా, అదే స్థాయిలో మంధరే కూడా వ్యవహరించినట్లు దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. బాటనీ, జువాలజీ తదితర కీలక సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నాపత్రాల తయారీ కమిటీలో ఉన్న తన స్థానాన్ని దుర్వినియోగం చేసి ప్రశ్నాపత్రాల సమాచారాన్ని అక్రమంగా వినియోగించినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. పరీక్షకు నెల రోజుల ముందే ప్రశ్నల ధోరణి తెలుసుకుని, పుణేకు చెందిన మనీషా వాంగ్మేర్ ద్వారా కొందరు అభ్యర్థులను ఎంపిక చేసి వారికి ప్రత్యేక కోచింగ్ నిర్వహించినట్లు గుర్తించారు. ఈ వ్యవహారంలో భారీ మొత్తంలో డబ్బులు చేతులు మారినట్లు సీబీఐ వెల్లడించింది. ప్రశ్నాపత్రాల రూపకల్పనలో భాగమైన వ్యక్తులే ప్రత్యేక కోచింగ్ క్లాసుల ద్వారా విద్యార్థులకు రాబోయే ప్రశ్నలను పరోక్షంగా అందించినట్లు దర్యాప్తులో తేలినట్లు సమాచారం. విద్యార్థులు లక్షల రూపాయలు చెల్లించి ఈ క్లాసులకు హాజరైనట్లు గుర్తించారు.

## ప్రపంచ ఆర్థిక వృద్ధిని నడిపించే
# ఇంజిన్‌గా భారత్

- ఒలింపిక్స్ ఆతిథ్యం, గ్రీన్ ఎనర్జీ, గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా అవతరించడమే లక్ష్యం
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- నెదర్లాండ్స్‌లో ప్రధాని మోదీ పర్యటన
- హేగ్‌లో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగం



బలగం టీవీ, న్యూఢిల్లీ బ్యూరో

భారతదేశ ఆకాంక్షలు, నూతన లక్ష్యాలు ఇకపై కేవలం దేశ సరిహద్దులకే పరిమితం కావని, ప్రపంచ ఆర్థిక వృద్ధిని నడిపించే ఇంజిన్‌గా భారత్ అవతరిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. నెదర్లాండ్స్‌లో రెండు రోజుల పర్యటనలో భాగంగా శనివారం ఇక్కడి 'ది హేగ్' నగరంలో ఏర్పాటు చేసిన ఘనమైన ప్రవాస భారతీయుల (డయాస్పోరా) సమావేశంలో ఆయన ప్రసంగించారు. భారతదేశంలో ప్రజల ఆకాంక్షలు అపరిమితంగా ఉన్నాయని, వాటిని సాకారం చేసేందుకు ప్రభుత్వం అంతే అంతులేని కృషితో ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు.భారత్‌ను గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ (తయారీ రంగ) కేంద్రంగా, హరిత ఇంధన (గ్రీన్ ఎనర్జీ) హబ్‌గా మార్చడంతో పాటు భవిష్యత్తులో ఒలింపిక్స్ క్రీడలకు ఆతిథ్యమివ్వడమే దేశం ముందున్న నాలుగు ప్రధాన ఆకాంక్షలని ప్రధాని వివరించారు.

**స్టార్టప్స్, సెమికండక్టర్ రంగంలో దూకుడు:**

దేశంలోని యువశక్తి ఆధ్వర్యంలో భారత్ ఆధునిక సాంకేతికత మరియు స్టార్టప్ రంగాల్లో అద్భుతాలు సృష్టిస్తోందని ప్రధాని కొనియాడారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), రక్షణ, అంతరిక్ష రంగాలలో మన యువత చేస్తున్న అద్భుత కృషి వల్ల నేడు ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా భారత్ ఎదిగిందని గర్వంగా ప్రకటించారు.

భారత్‌ను సెమికండక్టర్ చిప్‌ల తయారీ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని, ప్రస్తుతం దేశంలో 12 సెమికండక్టర్ ప్లాంట్ల పనులు వేగంగా జరుగుతుండగా, ఇప్పటికే రెండు ప్లాంట్లలో ఉత్పత్తి ప్రారంభమైందని ప్రధాని వెల్లడించారు. త్వరలోనే "డిజైన్డ్ ఇన్ ఇండియా", "మేడ్ ఇన్ ఇండియా" చిప్‌లు ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి వస్తాయన్నారు. ఒకప్పుడు మొబైల్ ఫోన్లను దిగుమతి చేసుకున్న భారత్, నేడు ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద మొబైల్ తయారీ దేశంగా నిలిచిందని గుర్తుచేశారు.

**గ్రీన్ ఎనర్జీలో రికార్డు వృద్ధి:**

పర్యావరణ పరిరక్షణ, మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా హరిత ఇంధన రంగానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ప్రధాని తెలిపారు. భారత్‌లో నిర్మిస్తున్న సోలార్ పార్కులు ప్రపంచంలోనే అతిపెద్దవని పేర్కొన్నారు. 2014లో కేవలం 2.82 గిగావాట్లు (+జె) గా ఉన్న సౌర విద్యుత్ సామర్థ్యం, 2026 మార్చి నాటికి ఏకంగా 53.28 రెట్లు పెరిగి 150.26 గిగావాట్లకు చేరుకుందని మోదీ స్పష్టం చేశారు. బ్రెజిల్‌ను అధిగమించి, పునరుత్పాదక ఇంధన సామర్థ్యంలో భారత్ ప్రపంచంలోనే మూడవ స్థానానికి చేరుకుందని తెలిపారు. కోవిడ్ మహమ్మారి, ఉక్రెయిన్, పశ్చిమాసియా యుద్ధాల వంటి సంక్షోభాల నేపథ్యంలో నమ్మకమైన, పారదర్శకమైన గ్లోబల్ సప్లై చైన్ (సరఫరా గొలుసు) వ్యవస్థను నిర్మించేందుకు భారత్, నెదర్లాండ్స్ కలిసి పనిచేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

**క్రీడా రంగంలో పటిష్ట బంధం:**

భారతదేశంలో ఒలింపిక్స్ (బహుశా 2036లో) నిర్వహించాలనే సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తూనే, నెదర్లాండ్స్‌తో క్రికెట్, హాకీ వంటి క్రీడల్లో సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని ప్రధాని ఆకాంక్షించారు. ఇటీవల జరిగిన టీ20 వరల్డ్ కప్‌లో నెదర్లాండ్స్ క్రికెట్ జట్టు అద్భుత ప్రదర్శన చేసిందని, భారత్‌కు గట్టి పోటీ ఇచ్చిందని కొనియాడారు. అలాగే భారత హాకీ రంగాన్ని పటిష్టం చేయడంలో డచ్ దేశస్థులు పోషించిన పాత్రను గుర్తుచేస్తూ, క్రీడలు ఇరు దేశాల స్నేహాన్ని మరింత పటిష్టం చేస్తాయన్నారు.

**డచ్ ప్రధాని, రాజుతో భేటీ:**

సాంకేతికత, రక్షణ, పునరుత్పాదక ఇంధనం, వాణిజ్య రంగాల్లో సహకారాన్ని విస్తరించడమే లక్ష్యంగా ప్రధాని మోదీ నెదర్లాండ్స్ చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన డచ్ ప్రధానమంత్రి రాబ్ జెట్టెన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. అలాగే ఆ దేశ రాజు విల్లెమ్-అలెగ్జాండర్, రాణి మాక్సిమాలను మర్యాదపూర్వకంగా కలవనున్నారు. ఐరోపా పర్యటనలో భాగంగా నెదర్లాండ్స్ అనంతరం మోదీ స్వీడన్, నార్వే, ఇటలీ దేశాలలో కూడా పర్యటించనున్నారు.



## ఇంధన ధరల పెంపుపై రేవంత్ రెడ్డి ఆగ్రహం

**సామాన్యుడిపై మోయలేని భారం.. తక్షణమే ఉపసంహరించుకోవాలిలిలి**

**'ఆత్మనిర్భర్ భారత్' కేవలం ఎన్నికల నినాదమే: తెలంగాణ ముఖ్యమంత్రిలిలి**

బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో

పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఈ చర్య సామాన్య ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతుందని, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు దారితీస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమాల ద్వారా స్పందించిన ముఖ్యమంత్రి.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో జరిగిన ఈ ఇంధన ధరల పెంపు "సమర్థించలేనిది" అని పేర్కొన్నారు. ఇది ఆర్థిక వ్యవస్థలోని పలు కీలక రంగాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. ఇంధన ధరల పెరుగుదల వల్ల ద్రవ్యోల్బణ ఒత్తిడి పెరిగి, సాధారణ పౌరులకు రోజువారీ అవసరాలు మరింత ప్రియమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఆర్థిక నిర్వహణలో కేంద్రం విఫలం**

అనాలోచిత విధానాలు, అసమర్థ పాలనతో మోదీ ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థను తప్పుదోవ పట్టించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేంద్రం గొప్పగా చెప్పుకునే "ఆత్మనిర్భర్ భారత్" అనేది కేవలం ఎన్నికల నినాదంగానే మిగిలిపోయిందని, క్షేత్రస్థాయిలో ఎలాంటి ఆర్థిక ఫలితాలను ఇవ్వలేకపోయిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాల వల్ల దేశంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు తీవ్ర దెబ్బతిన్నాయని, యువతకు ఉపాధి అవకాశాలు క్షీణించాయని, రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న హామీ నెరవేరలేదని ఆయన గుర్తుచేశారు.

**యుద్ధం నెపంతో ప్రజలపై భారం**

గడిచిన దశాబ్ద కాలంలో భారత రూపాయి విలువ నిరంతరాయంగా క్షీణిస్తూ, ప్రస్తుతం అత్యంత దారుణమైన స్థితికి చేరుకుందని రేవంత్ రెడ్డి విమర్శించారు. ప్రస్తుతం నడుస్తున్న ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణలను నెపంగా చూపిస్తూ.. కేంద్ర ప్రభుత్వం పెట్రో ధరలను పెంచి ప్రజలపై అదనపు భారాన్ని మోపుతోందని మండిపడ్డారు. దేశాన్ని ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుస్తున్నామని చెప్పుకుంటున్న కేంద్రం, ప్రజలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఈ సమయంలో ఇంధన ధరలను పెంచడాన్ని ఎలా సమర్థించుకుంటుందని ఆయన ప్రశ్నించారు.

ప్రజా విశ్వాస ఘాతుకం

ఇటీవల నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు పెట్రోలియం ధరలు పెంచబోమని పదే పదే హామీలు ఇచ్చిన బీజేపీ ప్రభుత్వం.. ఎన్నికల ఫలితాలు వచ్చిన కొద్ది రోజుల్లోనే లీటరుకు రూ. 3 కంటే ఎక్కువ ధర పెంచిందని ముఖ్యమంత్రి ధ్వజమెత్తారు. ఇది ముమ్మాటికీ "ప్రజా విశ్వాస ఘాతుకమే" నని ఆయన దుయ్యబట్టారు. కేవలం ఎన్నికల ప్రయోజనాల కోసమే బీజేపీ అబద్ధపు హామీలు ఇస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

## బండి సాయి భగీరథ్ అరెస్ట్



- 14 రోజుల రిమాండ్
- పోక్సో కేసులో శనివారం రాత్రి పోలీసుల అరెస్ట్
- చర్లపల్లి జైలుకు తరలింపు.. లొంగిపోలేదు, మేమే పట్టుకున్నామన్న సీపీ
- కుమారుడిని లాయర్ల ద్వారా అప్పగించానన్న కేంద్రమంత్రి బండి సంజయ్

బలగం టీవీ, న్యూఢిల్లీ బ్యూరో

పోక్సో కేసులో శనివారం రాత్రి అరెస్ట్ అయిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌కు మేడ్చల్ మెజిస్ట్రేట్ 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. శనివారం రాత్రి అరెస్ట్ చేసిన అనంతరం పేట్ బషీరాబాద్ పోలీసులు నిందితుడిని సుదీర్ఘంగా విచారించారు. ఆ తర్వాత మేడ్చల్ ప్రభుత్వ ఆసుపత్రిలో అతడికి వైద్య పరీక్షలు నిర్వహించి, అర్ధరాత్రి దాటిన తర్వాత మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. కోర్టు రిమాండ్ విధించడంతో పోలీసులు భగీరథ్‌ను చర్లపల్లి కేంద్ర కారాగారానికి (జైలుకి) తరలించారు.

**లొంగిపోవడం కాదు.. పట్టుకున్నాం (సీపీ రమేష్):**

బండి భగీరథ్ లొంగిపోలేదని, తామే అరెస్ట్ చేశామని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ స్పష్టం చేశారు. "పేట్‌బషీరాబాద్ పోలీసు స్టేషన్‌లో నమోదైన పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న బండి భగీరథ్‌ను హైదరాబాద్ నగర శివార్లలో మా బృందాలు పట్టుకున్నాయి. తదుపరి చట్టపరమైన చర్యల కోసం అతడిని స్టేషన్‌కు తరలిస్తున్నాం. ఇది లొంగిపోవడం కాదు" అని సీపీ వెల్లడించినట్లు 'ఏఎన్ఐ' వార్తా సంస్థ నివేదించింది. పరారీలో ఉన్న భగీరథ్ కోసం పోలీసులు ఇప్పటికే లుకౌట్ సర్క్యులర్ జారీ చేసి, ప్రత్యేక బృందాలతో గాలింపు ముమ్మరం చేసిన నేపథ్యంలో ఈ అరెస్ట్ చోటుచేసుకుంది. కాగా, ఈ కేసు విచారణ నిమిత్తం సిట్ (రాక్మీ) అధికారులు ఇప్పటికే నోటీసులు జారీ చేసినప్పటికీ భగీరథ్ హాజరుకాలేదు. అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ ఆయన హైకోర్టును ఆశ్రయించినప్పటికీ నిరాశే ఎదురైంది. భగీరథ్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై కోర్టు మే 21న తీర్పు వెలువరించనుంది.

చట్టం ముందు అందరూ సమానులే (బండి సంజయ్):

మరోవైపు, తన కుమారుడు శనివారం సాయంత్రం లాయర్ల సమక్షంలో కేసు విచారణకు సహకరించేందుకు పోలీసుల ముందుకు వచ్చి లొంగిపోయాడని కేంద్రమంత్రి బండి సంజయ్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. "ఈరోజు నేను నా కుమారుడు భగీరథ్‌ను విచారణ నిమిత్తం ఒక న్యాయవాది ద్వారా పోలీసులకు అప్పగించాను. చట్టం ముందు అందరూ సమానులేనని నేను ఇదివరకే చెప్పాను. తాను ఎలాంటి తప్పు చేయలేదని నా కుమారుడు పదే పదే చెబుతున్నాడు. అతనిపై ఫిర్యాదు నమోదైనప్పుడే పోలీసులకు అప్పగించాలని భావించాను. అయితే, అన్ని సాక్ష్యాధారాలను పరిశీలించిన మా న్యాయ బృందాలు ఈ కేసులో బెయిల్ వస్తుందని చెప్పడంతో, లొంగిపోవడంలో కొంత ఆలస్యం జరిగింది. ఇంకా జాప్యం చేయడం సరికాదనే ఉద్దేశంతోనే లాయర్ల ద్వారా పోలీసులకు అప్పగించాం. నాకు న్యాయవ్యవస్థపై పూర్తి గౌరవం ఉంది" అని బండి సంజయ్ స్పష్టం చేశారు.

**మైనర్ బాలిక వాంగ్మూలం నమోదు**

మైనర్ బాలికపై లైంగిక దాడి ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథ్‌పై పోక్సో కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బాధితురాలి వాంగ్మూలాన్ని పోలీసులు నమోదు చేశారు. మేడ్చల్ మెజిస్ట్రేట్ ఎదుట బాధితురాలు, ఆమె తల్లి వాంగ్మూలాలను 40 నిమిషాల పాటు రికార్డు చేశారు. ఇప్పటికే బాధితురాలి వాంగ్మూలాలను రెండుసార్లు పోలీసులు నమోదు చేశారు. మరోవైపు, భగీరథ్ దేశం దాటిపోకుండా పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. అతడి కోసం 5 బృందాలు గాలిస్తున్నాయి. భగీరథ్‌పై పోక్సో కేసు నమోదవ్వడంతో అతడితో టచ్‌లో ఉన్నవారిపై, స్నేహితులు, బంధువుల ఇళ్లపై పోలీసులు నిఘా ఉంచినట్లు సమాచారం. బంజారాహిల్స్‌లోని బండి సంజయ్ ఇంట్లో ఒక బృందం తనిఖీలు చేపట్టింది.

## ఇందిరమ్మ ఇండ్లకు కేంద్రవాటా కోసం ఎదురు చూస్తున్నాం

- కేంద్రం ఇవ్వకపోతే ప్రభుత్వం భరిస్తుంది
- 15-20 రోజుల తర్వాత ఇండ్లకు ఆపిన మొత్తాన్ని విడుదల చేస్తాం
- జూన్ 2న రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ప్రారంభం
- ఈనెల చివరిలోగా భూముల విలువల సవరణ
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



బలగం టీవీ, న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రంలో అత్యంత ప్రజాదరణ పొందిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద కేంద్ర ప్రభుత్వ వాటాగా రావలసిన నిధుల కోసం ఈ ఏడాది మార్చి నుంచి ఎదురుచూస్తున్నామని, కేంద్రం ఒక్కో ఇంటికి సుమారు 1 లక్షా 13 వేల రూపాయిల వాటా విడుదల కావాల్సి ఉందని, కేంద్రం నుంచి నిధుల వస్తాయన్న నమ్మకంతో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఫైనల్ బిల్ ఆపడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు అన్నారు. ఇప్పటి వరకు కేంద్రం నుంచి గ్రామీణ ప్రాంతానికి ఒక ఇల్లు కూడా మంజూరు కాలేదని తెలిపారు.

రాష్ట్ర సచివాలయంలో శనివారం మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన నిధుల కోసం పలుమార్లు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారితో పాటు తాను కూడా ప్రాతినిధ్యం చేశామని చెప్పారు. ఆ నిధుల విడుదల కోసం ప్రయత్నిస్తూ మరోవైపు ప్రస్తుతం పూర్తయిన ఒక్కో ఇంటికి 1.60 లక్షల రూపాయిలను తాత్కాలికంగా ఆపామని, ఒకవేళ కేంద్రం మరో 15-20 రోజుల్లోగా విడుదల చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వమే భరించి లబ్ధిదారులకు నిధులు అందజేస్తుందని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో తొలివిడత మూడున్నర లక్షలకు పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా ఇంతవరకు సుమారు 1.32 లక్షల ఇండ్లు పూర్తయ్యాయని, జూన్ నెలాఖరుకల్లా 68-72 వేల ఇండ్లు శ్లాబ్‌ల నిర్మాణం పూర్తవుతుందన్నారు.

**జూన్ 2న రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు:**

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని జూన్ 2న ఆదిలాబాద్‌లో ప్రారంభిస్తారని తెలిపారు. 2వ విడత మంజూరులో వివిధ రకాల వెసులుబాట్లను కల్పిస్తామని అన్నారు. గోడలు, బేస్‌మెంట్ లెవెల్, శ్లాబ్ వరకు ఉన్న గోడలు, శ్లాబ్ లేని ఇండ్లకు కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఒక్కో నియోజకవర్గానికి ఎన్ని ఇండ్లు మంజూరు చేయాలనే అంశాన్ని కూడా ఈనెల 21న క్యాబినెట్‌లో చర్చించి ప్రకటిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు.

గత 25 రోజులుగా రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాల పరిధిలో రెవెన్యూ, హౌసింగ్, స్టాంప్స్ డ రిజిస్ట్రేషన్, సర్వే అంశాలపై విస్తృతంగా చర్చించాం. ప్రజా ప్రతినిధుల నుంచి అభిప్రాయాలు, సలహాలు, సూచనలు స్వీకరించి కొన్ని విషయాలపై అక్కడికక్కడే నిర్ణయాలు తీసుకొని పరిష్కరించాం. ఈ సారి ప్రత్యేకంగా కలెక్టర్లు లేదా అదనపు కలెక్టర్లు, డిఎఫ్ఓలను సమావేశపరిచి రెవెన్యూ, అటవీ భూముల సరిహద్దులపై చర్చించి రోవర్ల సాయంతో సరిహద్దుల గుర్తింపుపై ఒక అవగాహన కల్పించి సరిహద్దులను కచ్చితంగా ఖరారు చేయాలని ఆదేశించాం. రాష్ట్రంలో కొన్ని దశాబ్దాల నుంచి రెవెన్యూ ఫారెస్ట్ మధ్య భూ సరిహద్దు వివాదాలు ఉన్నాయని వీటి పరిష్కారానికి జయింట్ సర్వే నిర్వహించి శాశ్వ పరిష్కారం చూపబోతామన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాలను గుర్తించి సమగ్ర సర్వే కార్యక్రమం చేపడతాం. రిజిస్ట్రేషన్ల సమయంలో సర్వర్ల డౌన్ అంశంపై దృష్టి సారించి కొత్త సాఫ్ట్ వేర్ ఏర్పాటుకు టెండర్లు పిలిచాం. సుమారు 14.08 కోట్లతో టెండర్ ఖరారు అయింది. మరో 3-4 నెలల్లో ఈ సమస్య తీరుతుంది. గత ప్రభుత్వహయాంలో అసంపూర్తిగా ఉండిపోయిన 2బీహెచ్‌కే ఇండ్లకు సంబంధించి పాతరేట్లతో పూర్తి చేసేలా కాంట్రాక్టర్లను కోరాం. అత్యధిక శాతం ఈ పనుల పూర్తికి ముందుకు రానందున లబ్ధిదారులను ఎంపిక చేసి వారికే మిగిలిన మొత్తాన్ని ఇస్తూ వారిచేతనే పూర్తిచేయించేలా నిర్ణయించాం. ఈమేరకు ఈ నెలాఖరులోగా ఇటువంటి ఇండ్లను గుర్తించేలా కలెక్టర్లకు ఆదేశాలిచ్చాం. పలు ప్రాంతాల్లో పదికిపైగా ఇండ్లు కలిగిన టవర్లను గుర్తించి వాటికి పాలకవర్గాన్ని ఏర్పాటు చేస్తూ, వాటి దిగువ కమర్షియల్ షాపులను లీజుకు బదులు పూర్తిగా బహిరంగ వేలంలో విక్రయించి ఆ మొత్తాన్ని ప్రభుత్వ ప్రాతినిధ్యం కలిగిన పాలక వర్గం ఎకౌంట్‌లో వేయాలని నిర్ణయించాం.

రాష్ట్రంలో భూముల విలువలను సవరించాలని కొన్ని ప్రాంతాల వాస్తవ విలువలతో పోలిస్తే భారీగా హెచ్చు తగ్గులున్న భూముల విలువలను క్రమబద్ధీకరించాలని ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనికి అనుగుణంగా ఈనెల చివరిలోగా భూముల విలువలను సవరించి అమలులోకి తీసుకువస్తామని వెల్లడించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో 2022 సంవత్సరంలో ఆరునెలలు తిరగకుండానే రెండు సార్లు భూముల విలువలను అశాస్త్రీయ పద్ధతిలో పెంచారని అన్నారు. ఆర్థిక నిపుణులైన అరవింద్ సుబ్రహ్మణ్యం గారి సలహాలు, సూచనల మేరకు శాస్త్రీయ పద్ధతిలో విశ్లేషించి భూముల ధరలను సవరిస్తున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు సుమారు 38 వేల ఇండ్లకు లబ్ధిదారులను ఖరారు చేసింది. తర్వాత ఏడాది పాటు సైంటిఫిక్ సర్వే నిర్వహించగా వీరిలో సుమారు 16వేల మంది అసలు ఆ ఇండ్లలో దిగలేదని తేలింది. హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో ఉంటూ రోజూ సుమారు 25 కిలోమీటర్ల దూరం ప్రయాణించలేని పేదలకు వారు ఉన్న ప్రాంతాలకు సమీపంలోనే ఇండ్లను కేటాయించాలని నిర్ణయించాం. అర్హులను ఎంపిక చేసి యుద్ధ ప్రాతిపదికన కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. జిహెచ్ఎంసీ పరిధిలో మూడు కార్పొరేషన్లలో పేదలకు ఇండ్ల సౌకర్యం కల్పిస్తాం.' అని అన్నారు.

## తమిళనాడు సీఎం, మంత్రులకు శాఖల కేటాయింపు

**విజయ్ వద్దే హోం, పోలీస్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్**

**సెంగొట్టియన్‌కు ఆర్థిక శాఖ కేటాయింపు**

బలగం టీవీ, చెన్నై

ముఖ్యమంత్రి విజయ్ సిఫార్సు మేరకు మంత్రులకు శాఖలను కేటాయిస్తూ లోక్ భవన్ శనివారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ముఖ్యమంత్రి విజయ్ తన వద్ద హోం, పోలీస్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, మహిళా సంక్షేమం, యువజన సంక్షేమం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ వాటర్ సప్లై శాఖలను ఉంచుకున్నారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, పేదరిక నిర్మూలన, నీటిపారుదల ప్రాజెక్టుల శాఖలను ఎన్.ఆనంద్‌కు అప్పగించారు. పబ్లిక్ వర్క్స్, హైవేస్, మైనర్ పోర్ట్స్, క్రీడల అభివృద్ధి శాఖలను ఆదవ్ అర్జునకు కేటాయించారు. ఆరోగ్యం, మెడికల్ ఎడ్యుకేషన్, ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖలను డాక్టర్ కె.జి.అరుణ్ రాజ్‌కు అప్పగించారు. ఫైనాన్స్, పెన్షన్స్ శాఖల బాధ్యతలను కె.ఎ.సెంగొట్టయ్యన్‌కు అప్పగించగా.. ఫుడ్ అండ్ సివిల్ సప్లైస్, కన్స్యూమర్ ప్రొటెక్షన్, ప్రైస్ కంట్రోల్ శాఖలను పి.వెంకటరమణన్‌కు కేటాయించారు. విద్యుత్, న్యాయ, జైళ్లు, అవినీతి నిరోధక శాఖలను ఆర్.నిర్మల్ కుమార్‌కి కేటాయించారు. స్కూల్ ఎడ్యుకేషన్, తమిళ అభివృద్ధి, సమాచార ప్రచార శాఖ, కల్చర్, ఫిల్మ్ టెక్నాలజీ శాఖలను రాజ్ మోహన్‌కు అప్పగించారు. మైన్స్ అండ్ మినరల్స్ శాఖను డాక్టర్ టి.కె.ప్రభుకు కేటాయించగా.. ఇండస్ట్రీస్, ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ శాఖల బాధ్యతలను సెల్వి ఎస్.కీర్తనకు అప్పగించారు. ఆయా శాఖలను మంత్రులకు కేటాయిస్తూ లోక్ భవన్ ప్రకటన విడుదల చేసింది. తమిళగ వెట్రి కళగం అధినేత జోసెఫ్ విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రిగా మే 10న ప్రమాణ స్వీకారం చేశారు. చెన్నై జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో విజయ్‌తో పాటు మరో తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఎన్.ఆనంద్, ఆదవ్ అర్జున, అరుణ్ రాజ్, సెంగొట్టయ్యన్, బి.వెంకటరమణన్, నిర్మల్ కుమార్, రాజ్ మోహన్, డాక్టర్ టి.కె.ప్రభు, ఎస్.కీర్తనలకు మంత్రివర్గంలో చోటు కల్పించారు.

## నెదర్లాండ్స్ పర్యటనలో ప్రధాని మోడీ

**మోడీకి ప్రవాసభారతీయులు ఘన స్వాగతం**

**సెమీ కండక్టర్ల విషయంలో భారత్ దూసుకెళ్తోందని వెల్లడి**

**యూనికార్న్ సంస్థలు వందకు చేరాయని ప్రకటన**

**మన సంస్కృతీసంప్రదాయాలు చిరస్మరణీయమని కితాబు**



బలగం టీవీ, న్యూఢిల్లీ బ్యూరో

సెమికండక్టర్ల విషయంలో భారత్ కీలక ముందడుగు వేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. దేశంలో ప్రస్తుతం నెలకు 20 బిలియన్ డాలర్ల డిజిటల్ ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయని తెలిపారు. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవని.. ప్రస్తుతం అవి 100కు చేరాయన్నారు. సెమికండక్టర్ల అంశంలోనూ భారత్ ముందడుగు వేసిందని.. ఆ దిశగా పనులు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులను కలిశారు. వారితో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐలపై ప్రశంసలు కురిపించారు. లక్ష్యాలను అధిగమించి వారు పని చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రధానికి ఘనస్వాగతం లభించింది. ప్రవాస భారతీయులతో కరచాలనం, మాటామంతీ నిర్వహించారు. నెదర్లాండ్స్ నాయకత్వంతో ఎప్పుడు మాట్లాడినా ప్రవాస భారతీయులను ఎంతో ప్రశంసించేవారని ప్రధాని గుర్తు చేసుకున్నారు. హేగ్ నగరం భారతీయ స్నేహానికి సజీవ చిహ్నంగా మారిందన్నారు. కాలం మారినా.. భారతీయ సంస్కృతి మారలేదని కొనియాడారు. ఈ సందర్భంగా ఈయూ దేశాలనుద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ అగ్రస్థానంలో ఉంది. నెలకు 20 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నాయి. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవి. ఇప్పుడు 100కిపైగా ఉన్నాయి. భారత్‌లో సెమి కండక్టర్ ప్లాంట్ల పనులు జరుగుతున్నాయి. మేడిన్ ఇండియా చిప్‌లు తయారవుతున్నాయి. ఏఐ సమ్మిట్, జీ20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించగలిగాం. భారత్‌లో 90 కోట్ల మంది ఓటర్లుగా నమోదయ్యారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో 64 కోట్ల మంది ఓటు వేశారు. ఈయూ దేశాల జనాభా మొత్తం కలిపినా 64 కోట్ల మంది కూడా లేరని మోదీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. 'ఇంతటి ప్రేమ, ఉత్సాహాన్ని చూసి నెదర్లాండ్స్‌లో ఉన్నానన్న సంగతి ఒక్క క్షణం మర్చిపోయాను. భారతదేశంలోనే ఓ ఉత్సవానికి హాజరైనట్లు అనిపించింది. భారత స్నేహానికి ది హేగ్ సజీవ చిహ్నంగా మారిందని అనిపిస్తోంది. నేను నెదర్లాండ్స్ నాయకత్వంతో మాట్లాడిన ప్రతిసారీ వారు ప్రవాస భారతీయులను ప్రశంసిస్తూనే ఉంటారు.

# సిబిఎస్ఇ లాంగ్వేజ్ విధానంలో మార్పులు

- త్రిభాషా సూత్రం తప్పనిసరి చేస్తూ ఆదేశాలు
- ఎన్‌సీఈఆర్‌టీ విడుదల చేసిన సిలబస్‌కు లోబడి మార్పు

**బలగం టీవి, న్యూఢిల్లీ**

దేశవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ స్కూళ్లలో లాంగ్వేజ్ విధానంలో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయి. రాబోయే 2026 జులై 1 నుంచి 9, 10 తరగతుల విద్యార్థులకు 'మూడు భాషల విధానాన్ని తప్పనిసరి చేస్తూ సీబీఎస్ఈ అధికారికంగా సర్క్యులర్ జారీ చేసింది. జాతీయ విద్యా విధానం, నేషనల్ కరిక్యులం ఫ్రేమ్‌వర్క్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్ సూచనలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు బోర్డు వెల్లడించింది. 2026-27 విద్యా సంవత్సరానికి గానూ ఎన్‌సీఈఆర్‌టీ విడుదల చేసిన నూతన సిలబస్‌ను సమీక్షించిన తర్వాతే ఈ మార్పులు చేసినట్లు బోర్డు స్పష్టం చేసింది. ఏప్రిల్‌లోనే విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ.. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా జులై నుంచి ఒక పరివర్తన ప్రక్రియ ద్వారా దీనిని అమలు చేయనున్నారు. కొత్త నిబంధన ప్రకారం విద్యార్థులు అభ్యసించే మూడు భాషల్లో కనీసం రెండు భాషలు కచ్చితంగా స్థానిక భారతీయ భాషలై ఉండాలి. ఒకవేళ విద్యార్థులు ఫ్రెంచ్, జర్మన్ వంటి విదేశీ భాషలను చదవాలనుకుంటే.. మిగిలిన రెండు భాషలు భారతీయ భాషలైనప్పుడు మాత్రమే దానికి అనుమతి ఉంటుంది. లేదా విదేశీ భాషను 4వ అదనపు భాషగానూ ఎంచుకోవచ్చు. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు గానూ ఈ నూతన విధానంలోని మూడో భాషకు 10వ తరగతిలో బోర్డు పరీక్ష ఉండదు. స్కూల్ స్థాయిలోనే ఇంటర్నల్ అసెస్‌మెంట్ ద్వారా దీనికి మార్కులు లేదా గ్రేడులు ఇస్తారు. అయితే ఇందులో పాస్ కావడం మాత్రం తప్పనిసరి.



మిడిల్ స్టేజ్(మిడిల్ స్కూల్), సెకండరీ స్టేజ్ చదువుల మధ్య లాంగ్వేజ్ స్కిల్స్, గ్రామర్, రీడింగ్ కాంప్రహెన్షన్ వంటి అంశాలలో 75 నుంచి 80 శాతం వరకు పోలికలు ఉంటాయని బోర్డు పేర్కొంది. అందువల్ల ప్రస్తుతానికి 9వ తరగతి విద్యార్థుల కోసం ఎన్‌సీఈఆర్‌టీ రూపొందించిన 6వ తరగతి స్థాయి పాఠ్య పుస్తకాలనే ఉపయోగించనున్నారు. ఈ పుస్తకాలతో పాటు స్థానిక, రాష్ట్ర స్థాయి సాహిత్యానికి సంబంధించిన కథలు, కవితలను కూడా సిలబస్‌కు అదనంగా చేర్చాలని స్కూళ్లను ఆదేశించింది. దీనికి సంబంధించిన పూర్తి గైడ్‌లైన్స్‌ను 2026 జూన్ 15 నాటికి సీబీఎస్ఈ విడుదల చేయనుంది. జులై 1లోపు 19 అధికారిక భారతీయ భాషలకు సంబంధించిన 6వ తరగతి ఖీ3 పాఠ్య పుస్తకాలను బోర్డు అందుబాటులోకి తీసుకురానుంది. తాజా నిర్ణయంతో భారతీయ భాషలను ప్రవేశపెట్టడం వల్ల స్కూళ్లలో అర్హులైన ఉపాధ్యాయుల కొరత ఏర్పడే అవకాశం ఉందని బోర్డు గుర్తించింది. దీని కోసం పాఠశాలలకు కొన్ని కీలకమైన మినహాయింపులు, ప్రత్యామ్నాయ మార్గాలను సూచించింది.

# ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించండి

**మోడీని డిమాండ్ చేసిన రాహుల్**



**బలగం టీవి, న్యూఢిల్లీ**

సంచలనం సృష్టించిన 'నీట్' ప్రశ్నాపత్రం లీక్‌కు సంబంధించి కేంద్రంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ శనివారంనాడు విమర్శలు కొనసాగించారు. తక్షణం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. ప్రశ్నాపత్రాల లీకేజీతో 22 లక్షల మంది నీట్ విద్యార్థులు నష్టపోయారని, అయినప్పటికీ ప్రధాని దీనిపై పెదవి విప్పడం లేదని విమర్శించారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణం తొలగిస్తారా? స్వయంగా ప్రధానమంత్రే ఇందుకు బాధ్యత వహిస్తారా? అని ప్రశ్నించారు. 'మోదీ జీ... ధర్మేంద్ర ప్రధాన్‌ను ఇప్పుడే తొలగించండి' అని ఆ ట్వీట్‌లో రాహుల్ పేర్కొన్నారు. వైద్యకళాశాలల్లో అడ్మిషన్ల కోసం మే 3న నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ-కమ్-ఎంట్రన్స్ పరీక్షలో అవకతవకలు వెలుగుచూడటంతో దీనిని రద్దు చేశారు. దీంతో దేశంలోని నలుమూలల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. జూన్ 21 తిరిగి పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై రాహుల్ విమర్శలు గుప్పిస్తూ, నీట్ పరీక్షల కోసం రెండేళ్ల పాటు 22 లక్షల మంది విద్యార్థులు రేయింబవళ్లూ కష్టపడ్డారని, వారి కఠోర శ్రమ బూడిదలో పోసిన పన్నీరయిందని అన్నారు. పరీక్షలకు రెండ్రోజుల ముందే నీట్ పేపర్ వాట్సాప్‌లో డిస్ట్రిబ్యూట్ అయిన విషయం యావద్దేశానికి తెలుసునని చెప్పారు. దీనితో తనకెలాంటి సంబంధం లేదని ధర్మేంద్ర ప్రధాన్ చెబుతున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ, యూనివర్శిటీ అధికారుల కుమ్మక్కు కావడం వల్లే విద్యావ్యవస్థకు తీవ్రనష్టం జరిగిందని ఆరోపించారు. ప్రతిభ ఆధారంగా కాకుండా సైద్ధాంతిక

అనుబంధాల ఆధారంగానే వైస్ ఛాన్సలర్ల నియామకాలు జరుగుతున్నాయని అన్నారు. వైస్ ఛాన్సలర్ కావడానికి ఎలాంటి సబ్జెక్ట్ నాలెడ్జ్ అవసరం లేదని, ఆర్ఎస్ఎస్‌కు చెందిన వారైతే చాలని, ఈ విషయం యావద్దేశానికి తెలుసునని అన్నారు. ఆర్ఎస్ఎస్ ఐడియాలజీ లేకుంటే ఎప్పటికీ వైస్ ఛాన్సలర్లు కాలేరని అన్నారు. దేశంలో 80 సార్లు పేపర్ లీక్‌లు జరిగాయని, రెండు కోట్ల మంది యువత భవిష్యత్తు నాశనమైందని లెక్కలు చెప్పారు. పేపర్ లీకేజీలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని మరోసారి డిమాండ్ చేశారు.

# బెంగాల్లో ఇక చట్టబద్ధమైన పాలన

**పోలీస్ సంక్షేమ బోర్డు రద్దు చేస్తున్నట్లు ప్రకటన**

**బెంగాల్ సిఎం సువేందు అధికారి వెల్లడి**

**బలగం టీవి, న్యూఢిల్లీ**

పశ్చిమబెంగాల్ ను గత పాలకుల ఇష్టానుసారం పాలించే వారని , ఇప్పుడు ఆ స్థానే చట్టబద్ధ పాలనను రాష్ట్రంలో తీసుసు వచ్చామని ముఖ్యమంత్రి సువేందు అధికారి అన్నారు. సీఎంగా పగ్గాలు చేపట్టిన తర్వాత దక్షిణ 24 పరగణాల జిల్లాలోని డైమండ్ హార్బర్‌లో తొలిసారి పోలీస్ అడ్మినిస్ట్రేషన్ మీటింగ్‌లో శనివారంనాడు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ సంక్షేమ

బోర్డును రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. పోలీసు సంక్షేమ బోర్డు ఒక రాజకీయ పార్టీకి 'బ్రాంచ్ ఆర్గనైజేషన్'గా మారినందునే దీనిని రద్దు చేస్తున్నామని తెలిపారు. 'ఒక మంచి ఉద్దేశంతో పోలీసు సంక్షేమ బోర్డు ఏర్పాటయింది. అయితే చివరికి అది పార్టీ అనుబంధ సంస్థగా మారిపోయింది. అది పోలీసు సంక్షేమానికి ఉపయోగపడిందా లేదా అనేది నాకు తెలియదు. కానీ, అక్రమపద్ధతిలో ఉద్యోగాల ఎక్స్‌టెన్స్‌కు మార్గంగా మారింది. కొందరు వ్యక్తిగతంగా లబ్దిపొందారు. అందుకే ఆ బోర్డును ఇవాళ రద్దుచేస్తున్నాం' అని సువేందు చెప్పారు. పోలీసు సంస్కరణలకు అవసరమైన కొత్త విధివిధానాలను మూడు నెలల్లో రూపొందించేందుకు చీఫ్ సెక్రటరీ సారథ్యంలో అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. పోలీసులు వేధింపులకు పాల్పడితే సాధారణ పౌరుడు సైతం పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయవచ్చని, చట్టం అందరికీ సమానమని సువేందు అన్నారు. ఈ-రిక్షాలు, అటోరిక్షా డ్రైవర్లు, హాకర్ల నుంచి ఒక వర్గం పోలీసులు కానీ, స్థానిక గ్రూపులు కానీ డబ్బులు వసూలు చేస్తుంటే ఎలాంటి పరిస్థితుల్లోనూ సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సుంకాల పేరుతో సొమ్ములు వసూలు చేయడం కానీ, రోడ్లపై వాహనాలు నిలిపివేయడం కానీ చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఇదే సమయంలో విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బంది రక్షణకు



ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఉన్న పోలీసు అధికారులపై దాడులు జరిగితే సహించేది లేదని, ఇందుకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ ఆస్తుల విధ్వంసానికి ఎవరు పాల్పడినా వారి వ్యక్తిగత సేవింగ్స్‌ను నష్టపరిహారాన్ని చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# మలక్‌పేట రైల్వే స్టేషన్ పనుల వేగం పెంచాలి



**కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి**

**బలగం టీవి, న్యూఢిల్లీ**

హైదరాబాద్ మలక్‌పేట రైల్వే స్టేషన్‌లో కొనసాగుతున్న ఆధునీకరణ పనులను కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించిన మంత్రి ప్రయాణికులకు అందుతున్న సదుపాయాలు, నిర్మాణ పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అభివద్ధి పనులు నత్తనడకన సాగుతుండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పనుల వేగం పెంచాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు.మలక్‌పేట రైల్వే స్టేషన్‌ను ఆధునిక సదుపాయాలతో అభివద్ధి చేస్తున్న నేపథ్యంలో ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేలా నిర్మాణాలు చేపడుతున్నట్టు అధికారులు మంత్రికి వివరించారు. స్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ఆధునిక వెయిటింగ్ హాల్స్, మెరుగైన లైటింగ్, పారిశుధ్య సదుపాయాలు, డిజిటల్ సమాచారం వ్యవస్థ, వికలాంగులకు అనుకూలమైన ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నట్టు తెలిపారు.పనుల నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండకూడదని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. నిర్మాణ పనుల సమయంలో ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైల్వే స్టేషన్ ఆధునీకరణతో పాతబస్తీ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మీడియాతో కేంద్ర మంత్రి మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా అమత్ భారత్ స్టేషన్ పథకం కింద రైల్వే స్టేషన్లను ఆధునికీకరిస్తున్నామని తెలిపారు. తెలంగాణలో కూడా పలు రైల్వే స్టేషన్లు వేగంగా అభివద్ధి చెందుతున్నాయని, మలక్‌పేట స్టేషన్‌ను ఆదర్శవంతమైన ప్రయాణ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. హైదరాబాద్ రైల్వే వ్యవస్థను దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు పనులలో జాప్యం సహించబోమన్నారు. ప్రయా ణికులకు సౌకర్యవంతంగా ఉండేలా లిఫ్టులు, ఎస్కలేటర్లు, విశాలమైన ప్లాట్‌ఫారమ్‌లు, షెల్టర్లు, మెరుగైన పార్కింగ్, సర్క్యులేటింగ్ ఏరియా, ఆధునిక వెయిటింగ్ హాల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇక ఎంఎంటీఎస్ రెండో దశ పనులను వేగంగా ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ విస్తరణ కొనసాగుతోందని, కొమురవెల్లి మల్లన్న భక్తుల కోసం కొత్త కొమురవెల్లి రైల్వే స్టేషన్ నిర్మాణం పూర్తి చేశామని వెల్లడించారు. ఈ నెల చివరి వారంలో లేదా వచ్చే నెల తొలి వారంలో స్టేషన్‌ను ప్రజలకు అంకితం చేయనున్నట్టు తెలిపారు. ఇప్పటికే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను సుమారు రూ.720 కోట్లతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివద్ధి చేస్తున్నామని, శంషాబాద్ విమానాశ్రయం తరహాలో స్టేషన్ రూపుదిద్దుకుంటోందని వివరించారు. అలాగే నాంపల్లి రైల్వే స్టేషన్‌ను రూ.350 కోట్లతో ఆధునీకరిస్తున్నామని చెప్పారు.నగరంలోని హఫీజ్‌పేట్, బేగంపేట్, నాంపల్లి, సికింద్రాబాద్, హైటెక్ సిటీ, మలక్‌పేట్, యాకుత్‌పురా, ఉప్పుగూడ, ఉమదానగర్, షాద్‌నగర్, మల్కాజిగిరి, మేడ్చల్ తదితర రైల్వే స్టేషన్లను ఒకేసారి ఆధునీకరిస్తున్నట్టు మంత్రి తెలిపారు. కార్యక్రమంలో రైల్వే శాఖ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల ఆర్థిక స్వావలంభనకు తోడ్పాటు

**నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలి**

**మంత్రి సీతక్క సూచన**

**బలగం టీవి, న్యూఢిల్లీ**

ఉద్యోగులు హక్కులతో పాటు విధులు కూడా గుర్తుంచుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. స్త్రీనిధి సంస్థను అందరం కాపాడుకోవాలన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు స్త్రీనిధి తోడ్పాటు అందిస్తోందని వెల్లడించారు. మైక్రో ఫైనాన్స్ బాధల నుంచి మహిళలకు విముక్తి కోసం స్త్రీనిధి ఏర్పాటయిందని తెలిపారు. ఇప్పటివరకు రూ.24 వేల కోట్ల రుణాలు పంపిణీ చేసిన స్త్రీనిధి అని చెప్పారు. 32 లక్షల మహిళలకు రుణాలు అందించిందని స్పష్టం చేశారు. తెలంగాణ మహిళలకు నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా తెలంగాణ స్త్రీనిధి మోడల్‌ను అనుసరిస్తున్నాయని.. మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతున్న స్త్రీ నిధి బ్యాంక్‌పై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తప్పుడు ఆరోపణలు వస్తే వెంటనే వెరిఫై చేసి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అప్పుడు ఆరోపణలతో సంస్థ ప్రతిష్ట దెబ్బతినకూడదని మంత్రి వివరించారు. మహిళల అభివృద్ధే సమాజ అభివృద్ధికి పునాది అని చెప్పారు. చిన్న వ్యాపారాలు, గృహాధారిత ఉపాధికి ప్రభుత్వం ప్రోత్సాహం అందింది. ఆదివాసీ మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తున్నాం. స్త్రీనిధి మహిళల కోసం మహిళల ఆధ్వర్యంలో నడిచే సంస్థ. స్త్రీనిధిని కాపాడుకోవాలి. ఉద్యోగ అనుకూల ప్రభుత్వం మా ప్రభుత్వం. స్త్రీ నిధి ఏర్పాటులో, దాన్ని విజయవంతం చేయడంలో కృషిచేసిన విద్యాసాగర్ రెడ్డికి అభినందనలు. నూతన నాయకత్వంలో ఈ సంస్థ మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నానని మంత్రి సీతక్క వెల్లడించారు.



# విమానయాన సంస్థలకు భారీ ఊరట

**ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ పై వ్యాట్ తగ్గింపు**

**బలగం టీవి, న్యూఢిల్లీ**

విమానయాన సంస్థలకు భారీ ఊరట కలిగిస్తూ ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ పై వ్యాట్ ను భారీగా తగ్గించింది. ఏటీఎఫ్‌పై ప్రస్తుతం ఉన్న వ్యాట్‌ను 25 శాతం నుంచి 7 శాతానికి తగ్గించింది. విమానాలు నడిపేందుకు జెట్ ఇంజన్లలో ఏటీఎఫ్ వినియోగిస్తున్నారు. వ్యాట్ తగ్గింపునకు ఢిల్లీ సర్కార్ తాజా నిర్ణయంతో ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాయాశ్రంలో ఇంధనం కొనుగోలు చేసే విమానయాన సంస్థలు తక్కువ ధరలను చెల్లించే వీలుంటుంది. 'ఏటీఎఫ్‌పై వ్యాట్‌ను 25 శాతం నంచి 7 శాతానికి తగ్గించాలని ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయంతో ఎయిర్‌లైన్స్‌కు, సాధారణ ప్రయాణికులకు లబ్ది చేకూరుతుంది' అని ఒక అధికార ప్రకటన విడుదల చేశారు. దీనికి ఒకరోజు ముందు మహారాష్ట్ర ప్రభుత్వం సైతం ఏటీఎఫ్‌పై వ్యాట్‌ను 18 శాతం నుంచి 7 శాతానికి తగ్గించింది. మే 15వ తేదీ నుంచి ఆరు నెలల పాటు ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని తెలిపింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, గ్లోబల్ క్రూడాయిల్ ధరల పెరుగుదల, సరఫరాలో అవాంతరాల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొంది. భారతీయ విమానాయాన సంస్థల మొత్తం నిర్వహణ ఖర్చుల్లో సుమారు 35 నుంచి 45 శాతం జెట్ ఇంధనానికే ఖర్చవుతుంది. ఏటీఎఫ్‌పై వ్యాట్ తగ్గింపు నిర్ణయంతో ఇండిగో, ఎయిర్ ఇండియా వంటి ప్రముఖ విమానయాన సంస్థలకు ఒకింత ఊరట కలుగనుంది.

# ఢిల్లీ ఎయిర్‌పోర్టులో భారీగా బంగారం పట్టివేత

**రూ.5.5 కోట్ల విలువైన పసిడి స్వాధీనం**


**బలగం టీవి, న్యూఢిల్లీ**

దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి అక్రమ బంగారం గుట్టురట్టయింది. ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీ బంగారం స్మగ్లింగ్ యత్నాలను భగ్నం చేశారు కస్టమ్స్ అధికారులు. పక్కా సమాచారంతో నిఘాపెట్టిన కస్టమ్స్ విభాగం అధికారులు.. అమెరికా నుంచి వచ్చిన ఓ భారత సంతతి వ్యక్తి వద్ద నుంచి రూ.5.5 కోట్ల విలువైన పసిడిని స్వాధీనం చేసుకున్నారు. శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి వచ్చిన సదరు ప్రయాణికుడు ఎవరికీ అనుమానం రాకుండా విమానాశ్రయం నుంచి బయటపడేందుకు యత్నించాడు. అయితే.. అంతర్జాతీయ స్మగ్లర్లు భారీగా బంగారాన్ని భారత్‌కు తరలిస్తున్నారనే ముందస్తు సమాచారంతో అధికారులు అప్పటికే అలర్ట్ అయ్యారు. సదరు ప్రయాణికుడి కదలికలు అనుమానాస్పదంగా ఉండటంతో కస్టమ్స్ బృందం అతడిని అడ్డుకుని విచారించింది. అతడిని, లగేజీని తనిఖీ చేయగా.. అసలు విషయం వెలుగుచూసింది. అతను ధరించిన ప్రత్యేక బెల్టుతో పాటు ప్యాంటు జేబుల్లో అత్యంత చాకచక్యంగా దాచిన 115 బంగారు బిస్కెట్లను(24 క్యారెట్లు) అధికారులు గుర్తించారు. ఇవి మొత్తం సుమారు 3.5 కిలోల బరువు ఉంటాయని, వీటి మార్కెట్ విలువ దాదాపు రూ.5.5 కోట్ల వరకు ఉంటుందని అధికారులు నిర్ధారించారు. నిందితుడిని అరెస్ట్ చేసిన అధికారులు.. ప్రస్తుతం అతని కాల్ డేటా, ప్రయాణ వివరాలు, ఆర్థిక లావాదేవీలను నిశితంగా పరిశీలిస్తున్నారు. పట్టుబడిన వ్యక్తి రవాణాదారు మాత్రమేనని.. దీని వెనుక అంతర్జాతీయ స్మగ్లింగ్ సిండికేట్ హస్తమున్నట్టు అనుమానిస్తున్నారు. ఇటీవల బంగారంపై దిగుమతి సుంకం పెరగడంతో స్మగ్లింగ్ కేసులు ఎక్కువయ్యాయని.. అందుకే ఎయిర్‌పోర్టుల్లో అత్యాధునిక స్క్రీనింగ్ టెక్నాలజీ, రిస్క్ ప్రొఫైలింగ్ ద్వారా నిఘాను మరింత తీవ్రం చేసినట్లు వెల్లడించారు కస్టమ్స్ అధికారులు.

# నాకూ ఓ మంత్రి పదవి ఇవ్వండి

**రాహుల్‌ను కోరిని పరిగి ఎమ్మెల్యే**

**బలగం టీవి, న్యూఢిల్లీ**



లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని కలిసినట్లు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ కేబినెట్‌లో తనకు అవకాశం కల్పించాలని కోరినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ మేరకు రాహుల్ గాంధీకి వినతిపత్రం అందించినట్లు పేర్కొన్నారు. తెలంగాణ కేబినెట్‌లో మూడు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయని.. రంగారెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం లేదని రామ్మోహన్ రెడ్డి చెప్పారు. గతంలో రంగారెడ్డి జిల్లాకు ముగ్గురు నుంచి ఆరుగురు మంత్రులు ఉండేవారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. డీలిమిటేషన్‌లో భాగంగా జిల్లాలో 44 అసెంబ్లీ నియోజకవర్గాలు, 8 పార్లమెంట్ స్థానాలకు పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ కారణంగానే తాను మంత్రి పదవి ఆశిస్తున్నట్లు చెప్పారు. తమ కుటుంబం మూడు తరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే పని చేస్తోందని.. బూత్ స్థాయి నుంచి తాను పని చేసినట్లు గుర్తు చేశారు. నాలుగు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశానని.. పార్టీ అధికారంలోకి రావాలనే ఏకైక లక్ష్యంతో కృషి చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు మంత్రి పదవి కోసం రాహుల్ గాంధీకి వినతి సమర్పించగా సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తనకు మంత్రి పదవి వచ్చేలా రాహుల్ గాంధీతో మాట్లాడి అవకాశం కల్పిస్తారని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# వ్యాఖ్యల వివాదంపై స్పందించిన సీజేఐ సూర్యకాంత్

**బలగం టీవి, న్యూఢిల్లీ**

కొంతమందిని పరాన్నజీవులు, బొద్దింకలతో పోల్చినట్లు వెలువడిన వ్యాఖ్యల వివాదంపై భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ స్పందించారు. ఓ కేసు విచారణ సందర్భంగా తాను మౌఖికంగా చేసిన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకుని కొందరు వక్రీకరించారని తెలిపారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో నకిలీ, బోగస్ డిగ్రీలతో వివిధ వృత్తుల్లోకి ప్రవేశించే వారినే ఉద్దేశిస్తూ ఆ వ్యాఖ్యలు చేసినట్లు స్పష్టం చేశారు. ఇలాంటి వ్యక్తులు మీడియా, సోషల్ మీడియా సహా పలు రంగాల్లోకి చొరబడి వ్యవస్థలను దెబ్బతీస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి వారినే పరాన్నజీవులతో పోల్చినట్లు తెలిపారు. అయితే తన వ్యాఖ్యలను దేశ యువతపై చేసిన విమర్శలుగా చిత్రీకరించడం పూర్తిగా నిరాధారమని సూర్యకాంత్ అన్నారు. భారతీయ యువత పట్ల తాను ఎంతో గర్వంగా భావిస్తానని పేర్కొన్నారు. యువత దేశాభివృద్ధికి మూలస్తంభాలుగా ఉన్నారని తెలిపారు. "మన దేశ యువత ప్రతిభ, క్రమశిక్షణ, విలువల పట్ల నాకు అపారమైన గౌరవం ఉంది. యువత నాపట్ల చూపిస్తున్న గౌరవం, మర్యాదలను నేను ఎంతో విలువైనవిగా భావిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు.

# యువతిపై ప్రేమోన్మాది దాడి

**కత్తితో నరికి చంపిన దుండుగుడు**

**బలగం టీవి, మహబూబ్‌నగర్**

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఘోరం చోటుచేసుకుంది. మరో దుర్మార్గుడి ప్రేమకు యువతి బలయ్యింది. యువతిపై ప్రేమోన్మాది కత్తితో దాడి చేసి దారుణంగా హత్య చేసిన ఘటన తీవ్ర కలకలం రేపింది. తీవ్ర గాయాలపాలైన యువతిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది. తన ప్రేమను నిరాకరించిందన్న అక్కసుతోనే నిందితుడు ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు. దీంతో అతడిని పట్టుకొని స్థానికులు చితకబాదారు. జడ్చర్లలో ప్రైవేటు స్కూల్ టీచర్‌గా పనిచేస్తున్న యువతిని గత కొంత కాలం నుంచి ప్రేమ పేరుతో వేధిస్తున్న ఈ ప్రేమోన్మాది.. ఈ రోజు ఆమె బస్సు దిగి వెళ్తున్న సమయంలో కత్తితో దాడికి పాల్పడ్డాడు.

# 20న రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్

**ఆన్‌లైన్ మెడికల్ దందాకు వ్యతిరేకంగా నిర్ణయం**

**బలగం టీవి, హైదరాబాద్**

మే 20న రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్ కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా బందుకు డ్రగ్స్ కంట్రోల్ ఆఫీసర్స్ ఇండియా వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపునిచ్చింది.. కోవిడ్ సమయంలో వచ్చిన ఆదేశాలను అడ్డంగా పెట్టుకుని అక్రమ దందా జరుగుతుందని ఆరోపించింది. ఆన్‌లైన్ బిజినెస్ లో నకిలీ మందులతో పాటు ప్రమాదకరమైన మందులు సరఫరా అవుతున్నాయని అసోసియేషన్ పేర్కొన్నది.. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఆన్‌లైన్ సేవలకు ఫుల్ స్టాప్ పెట్టాలని అసోసియేషన్ డిమాండ్ చేస్తోంది. దీనివల్ల సామాన్య ప్రజలు మందులు కొనుగోలు చేయడంలో ఇబ్బందులు ఎదుర్కోవచ్చు. ఆన్‌లైన్‌లో మందులు విక్రయించే ఈ-ఫార్మసీ కంపెనీలకు వ్యతిరేకంగా ఈ సమ్మె జరుగుతోంది. సరైన పరీక్షలు చేయకుండానే ఆన్‌లైన్ ఎక్స్మి-లాట్‌ఫామ్‌లలో మందులు అమ్ముతున్నారని, ఇది రోగుల భద్రతకు పెద్ద ముప్పుగా పరిణమించవచ్చని ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ చెబుతోంది. అనేక ఈ-ఫార్మసీ వెబ్‌సైట్లు సరైన వైద్య ధృవీకరణ లేకుండా మందులను పంపిణీ చేస్తున్నాయని ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ ఆరోపిస్తున్నాయి. పాత ప్రిస్క్రిప్షన్‌లను తరచుగా తిరిగి వాడుతున్నారు, ఇప్పుడు, ఏఐ సాంకేతికతతో, మందులను కొనుగోలు చేయడానికి నకిలీ ప్రిస్క్రిప్షన్‌లను సృష్టించవచ్చు. ఇది యాంటీబయాటిక్‌ల దుర్వినియోగం, వ్యసనపరులైన మందుల దుర్వినియోగంలో వేగవంతమైన పెరుగుదలకు దారితీయవచ్చు, ఇది భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు కారణం కావచ్చు. అంతేకాకుండా, ఆన్‌లైన్ ఎక్స్మి-లాట్‌ఫారమ్‌లలో మందులను భారీ తగ్గింపులకు అమ్మడం చిన్న దుకాణదారుల వ్యాపారాలను తీవ్రంగా దెబ్బతీస్తోంది. స్థానిక వైద్య దుకాణాలపై ప్రజలు ఆధారపడే గ్రామాలు, చిన్న పట్టణాలలో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, అనేక చిన్న మందుల దుకాణాలు మూతపడవచ్చని, దీనివల్ల మందుల లభ్యతపై ప్రభావం పడుతుందని ఏఐఓసీడీ పేర్కొంది.

# పంట వ్యవర్థాలను కాల్చడంతో ప్రతికూల ప్రభావం

**రైతులకు అవగాహన కల్పించాలి**

**వ్యవసాయ శాఖ సంచాలకులు డా. బి. గోపి**

**బలగం టీవి, హైదరాబాద్**

వ్యవసాయ భూముల్లో పంట కోత అనంతరం మిగిలే పంట అవశేషాలను కాల్చివేయడం వల్ల భూసారం, పర్యావరణం మరియు ప్రజారోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు పడుతున్నాయని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు డా. బి. గోపి తెలిపారు. తాత్కాలిక సౌలభ్యం కోసం పంట వ్యర్థాలను తగులబెట్టడం రైతులకు దీర్ఘకాలంలో ఆర్థిక నష్టాలను కలిగిస్తుందని ఆయన హెచ్చరించారు. వ్యవసాయ శాఖ మంత్రి ఆదేశాల మేరకు, రాష్ట్రంలోని వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు వ్యవసాయ అధికారులు పంట అవశేషాల దహనం వల్ల కలిగే నష్టాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సంచాలకులు ఆదేశించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయడంతో పాటు రైతులకు పలు ముఖ్య సూచనలు చేశారు. ప్రతి మంగళవారం నిర్వహించే 'రైతు నేస్తం' కార్యక్రమాల్లో పంట అవశేషాల నిర్వహణపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. అలాగే, పొలాల్లో పంట వ్యర్థాలను కాల్చకుండా రోటావేటర్తో కలియదున్నడం, వేస్ట్ డీకంపోజర్ వినియోగం వంటి ప్రత్యామ్నాయ పద్ధతులను పాటించాలని రైతులను కోరారు.లక్ష్మితులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, భూమి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సుస్థిర వ్యవసాయం దిశగా ముందుకు సాగాలని డా. బి. గోపి ఆకాంక్షించారు.

# పొదుపు చర్యల్లో భాగమే మహానాడు మార్పు

**ప్రధాని పిలుపుతో సిఎం చంద్రబాబు నిర్ణయం**

**మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి**

**బలగం టీవి, మచిలీపట్నం**

పొదుపు చర్యలు పాటించాలంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపుతో టీడీపీ మహానాడు కార్యక్రమాన్ని ఆన్‌లైన్ ద్వారా నిర్వహించాలని పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. నెల్లూరులో జరగాల్సిన మహానాడు కార్యక్రమాన్ని మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పొలిట్‌బ్యూరో సభ్యులు, తదితర ముఖ్య నాయకుల సమక్షంలో ఈ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాలలో క్లస్టర్స్ వారీగా స్క్రీన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహానాడు ఉద్దేశాలు, నిర్ణయాలను పార్టీ నాయకులు, కార్యకర్తలకు తెలియచేస్తామన్నారు. యుద్ధ ప్రభావం వల్ల

దేశవ్యాప్తంగా నెలకొన్న విపత్కర పరిస్థితుల నేపథ్యంలో పార్టీ ఈ నిర్ణయం తీసుకుందన్నారు.

నిత్యావసర సరకులు అధిక రేట్లకు విక్రయిస్తే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి అభద్రతా భావానికి గురికావాల్సిన అవసరం లేదన్నారు. దీన్ని కట్టడి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. ఇందుకోసం సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ఓ కమిటీని నియమించి నట్లు చెప్పారు. ఈ కమిటీకి రాష్ట్ర పౌరసఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేతృత్వం వహిస్తున్నారని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించి నిత్యావసర సరకులను అధిక ధరలకు విక్రయిస్తే సహించమన్నారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేకమైన మానిటరింగ్ జరుగుతోందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# టిజి వెంకటేశ్ జన్మదిన వేడుకలు

**60 జంటలకు సామూహిక వివాహాలు**

**బలగం టీవి, కర్నూల్**

మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తన పుట్టిన రోజు సందర్భంగా కర్నూలులో 60 మంది జంటలకు సామూహిక వివాహాలు జరిపించారు. నూతన వధూవరులను ఆశీర్వదించి నగదు చెక్కులు పంపిణీ చేశారు. సామూహిక వివాహ కార్యక్రమం అనంతరం మాజీ ఎంపీ వెంకటేశ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వైసీపీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్దార్థరెడ్డిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'సిద్దార్థ్ రెడ్డిని ఒకసారి కలిసి భవిష్యత్తు బాగుంటుందని నేను చెప్పాను. రాయలసీమలో మీసాలు తిప్పిన పెద్దపెద్ద వాళ్లు చివరికి వాటిని దించి మా దగ్గరికి వచ్చారు. మీసాలు తిప్పే వారికి బుద్ధి చెప్పక తప్పదు. మీరు 100 మందిని తెస్తే మేము 1000 మంది తెస్తాం. సేవా కార్యక్రమాలకు కోట్లు ఖర్చు చేస్తున్నాం, మా కోసం ఖర్చు పెట్టలేమా?. మీరు రెచ్చిపోతే మా కార్యకర్తలు సరైన రీతిలో బుద్ధి చెబుతారు. మీరు అదుపులో ఉండాలని హెచ్చరిస్తున్నాం. మాకు నీతులు చెప్పే నాయకులు కర్నూలులో ఎన్నో భూములు కబ్జా చేశారు. ఆ భూములను మేము రక్షించాం. కులమతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నాం. అలాంటి మాపై బురద చల్లాలని చూస్తే చూస్తూ ఊరుకోం' అని అన్నారు. కాగా, ఈ కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్ కూడా పాల్గొన్నారు.

# గన్నవరం ఎయిర్‌పోర్టు మూసివేత అంటూ దుష్ప్రచారం

**తప్పుడు ప్రచారాలను నమ్మొద్దన్న ప్రభుత్వం**

**బలగం టీవి, విజయవాడ**

విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం మూసివేస్తారంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఏపీ ప్రభుత్వం ఖండించింది. ఇది పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేస్తూ ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్‌చెక్ విభాగం 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టింది. గన్నవరం ఎయిర్‌పోర్టులో ప్రయాణికుల రద్దీని తట్టుకొనేందుకు రూ.611.80 కోట్ల అంచనా వ్యయంతో నూతన ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్ నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయని తెలిపింది. దీన్ని త్వరలోనే ప్రారంభించేందుకు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ), రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తున్నట్లు తెలిపింది. అమరావతి గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఒక దీర్ఘకాలిక వ్యూహాత్మక ప్రాజెక్ట్. రాజధాని అమరావతి పరిధిలోని గుంటూరు జిల్లా, తాడికొండ మండలం రావెల గ్రామ సమీపంలో సుమారు 4,618 ఎకరాల్లో కొత్త గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుకు సిద్ధమయ్యారు. అయితే, ఇది భవిష్యత్తులో అమరావతిని గ్లోబల్ ఏవియేషన్ హబ్‌గా, విమానాల మరమ్మతుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఉద్దేశించిన దీర్ఘకాలిక ప్రాజెక్టు. రెండు విమానాశ్రయాలూ కలిసే కొనసాగుతాయి. మెట్రో నగరాలు, అభివృద్ధి చెందుతున్న రాజధాని ప్రాంతాల్లో ఒకటి కంటే ఎక్కువ విమానాశ్రయాలు ఉండటం సాధారణం. అదే విధంగా అమరావతిలో కొత్త ఎయిర్‌పోర్ట్ వచ్చినా, విజయవాడ గన్నవరం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ యథావిధిగా తన సేవలను కొనసాగిస్తుంది. ఈ అంశంలో తప్పుడు ప్రచారం నమ్మవద్దని కోరుతున్నాం అని పేర్కొంది.

# 18నుండి 23వరకు క్రీడా పర్యాటక వారోత్సవాలు

**జిల్లా కలెక్టర్లతో సిఎస్ టెలీకాన్ఫరెన్స్**

**బలగం టీవి, హైదరాబాద్**



ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 18 తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించే యువజన, క్రీడా, పర్యాటక వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మే 18 నుండి 23 వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాల నిర్వహణపై స్పెషల్ సిఎస్ లు జయేష్ రంజన్, వాణి ప్రసాద్ లతో కలసి శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతలో క్రీడా స్ఫూర్తి, దేహదారుఢ్యం, సామాజిక చైతన్యం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకై ఈ కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా పర్యాటక ప్రాంతాలపై ప్రజల్లో పెద్ద ఎత్తున చైతన్యం కల్పించాలని, పర్యాటక ప్రాంతాలను ప్రజలు సందర్శించేలా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రధానంగా స్పోర్ట్స్ కార్యక్రమాలను రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో నిర్వహించాలన్నారు. ప్రతీ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, యువజన సంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు. ఈనెల 18న నిర్వహించే 'ఫిట్- తెలంగాణా థీమ్ తో రాష్ట్ర , జిల్లా కేంద్రాలలో 5ఐ రన్, అదేవిధంగా అన్ని మండల కేంద్రాలలో వ్యాకథాన్, యోగ తదితర కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. తెలంగాణలో పర్యాటక రంగానికి ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఈ వారోత్సవాలు దోహదపడతాయని, దీనిలో భాగంగా ఈ వారం రోజులు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని అన్ని మ్యూజియంలలో ఉచిత ప్రవేశం కల్పించనున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా జిల్లాల్లో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లపై కూడా జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోళ్లలో ఎక్కడ జాప్యం లేకుండా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

# వెండి దిగుమతులపై ఆంక్షలు

**ఆదేశాలు జారీ చేసిన కేంద్రం**

**బలగం టీవి, హైదరాబాద్**

పశ్చిమాసియాలో సంక్షోభం వేళ ఇటీవల బంగారం, వెండి దిగుమతులపై సుంకాన్ని పెంచిన కేంద్ర ప్రభుత్వం, తాజాగా మరిన్ని చర్యలు తీసుకుంది. వెండి దిగుమతులపై ఆంక్షలు విధించింది. స్వేచ్ఛా విధానం నుంచి పరిమిత విధానానికి సవరించింది. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని విదేశీ వాణిజ్య విభాగ డైరెక్టరేట్ జనరల్ ఓ నోటిఫికేషన్‌లో తెలిపింది. ఆంక్షల విభాగంలో ఉండే వస్తువులను దిగుమతి చేసుకోవాలంటే తప్పనిసరిగా ప్రభుత్వ లైసెన్స్ పొందాల్సి ఉంటుంది. విదేశీ మారకపు ద్రవ్యాన్ని జాగ్రత్తగా వాడుకునేందుకు వీలుగా బంగారం కొనడాన్ని ఏడాదిపాటు ఆపేయాలని ప్రధాని మోదీ ఇటీవల పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే బంగారం, వెండి దిగుమతులను నియంత్రిం చేందుకు చర్యలు చేపట్టిన ప్రభుత్వం.. ఈ రెండు లోహాల దిగుమతులపై సుంకాన్ని 6 నుంచి 15 శాతానికి పెంచిన విషయం తెలిసిందే. తాజాగా వెండి దిగుమతిపై ఆంక్షలు విధించడం గమనార్హం.

# ఉప్పల్ వరంగల్ రూటులో ట్రాఫిక్ ఆంక్షలు

**వరంగల్ బస్ స్టాప్ నల్లచెరువుకు తరలింపు**

**బలగం టీవి, హైదరాబాద్**

ఉప్పల్‌లో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగు తున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఉప్పల్ సర్కిల్‌లోని వరంగల్ బస్టాప్, యాదగిరిగుట్ట బస్టాప్‌లను నల్లచెరువు కట్ట సమీపానికి మార్చారు. ఉప్పల్ వద్ద వరంగల్ వైపు వెళ్లే రహదారిని ఆదివారం నుంచి తాత్కాలికంగా మూసివేయనున్నారు. హైదరాబాద్ నుంచి వరంగల్ వైపు వెళ్లే వాహనాలను జీఎస్ఐ వద్ద దారి మళ్లించనున్నారు. జీఎస్ఐ జంక్షన్ వద్ద బీరప్పగడ్డ మీదుగా ఎన్‌హెచ్-163 మీదకు డైవర్ట్ చేయనున్నారు. అలాగే, వరంగల్ నుంచి హైదరాబాద్ వచ్చే వాహనాలను మేఫీల్ హోటల్ వద్ద దారి మళ్లించనున్నారు. ఉప్పల్ భగాయత్ మీదుగా నాగోల్ సర్వీస్ రోడ్డులో వెళ్లి ప్లైఓల్లక్ష్మివర్ వద్ద యూటర్న్ ఏర్పాటు చేశారు. వరంగల్ నుంచి వచ్చే పెద్ద వాహనాలు ఓఆర్ఆర్ మీదుగా హయత్‌నగర్‌కు మళ్లిస్తారు. వరంగల్‌కు వెళ్లే భారీ వాహనాలను హయత్‌నగర్, ఓఆర్ఆర్ మీదుగా ఘట్‌కేసర్‌కు మళ్లించనున్నారు.

# జవహర్ నగర్ చోరీ కేసును ఛేదించిన పోలీసులు




**నేపాలీ దంపతులతో పాటు మరొకిరి అరెస్ట్**

**నిందితుల నుంచి నగదు, బంగారం స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన డిసిపి సుమతి**

**బలగం టీవి, హైదరాబాద్**

సికింద్రాబాద్‌లోని జవహర్‌నగర్‌లో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. వృద్ధ దంపతులను కట్టేసి ఇంట్లో చోరీ చేసిన నేపాలీ ముఠాలో కీలక నిందితులను అరెస్ట్ చేశారు. ఈ నెల 12న జరిగిన చోరీలో నేపాలీ దంపతులు మమత, రమేశ్‌తోపాటు సబీనాను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి బంగారం, వెండి, నగదును స్వాధీనం చేసుకున్నారు. 8 మంది నేపాలీ ముఠా సభ్యులు చోరీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసు వివరాలను మల్కాజ్‌గిరి సీపీ సుమతి మీడియాకు వెల్లడించారు. ఈ చోరీ కేసును 250కి పైగా సీసీటీవీ ఫుటేజీలను విశ్లేషించడంతో లభించిన క్లూస్ ఆధారంగా 72 గంటల్లో ఈ కేసును ఛేదించినట్లు మల్కాజ్‌గిరి సీపీ సుమతి వెల్లడించారు. పక్కా ఎక్స్మి-లాన్‌తో ఇంట్లోకి ప్రవేశించి చోరీకి తెగబడిన ఈ ముఠాలో నలుగురిని అరెస్టు చేశామని, మిగతా వారి కోసం గాలిస్తున్నట్లు చెప్పారు. మీనా అలియాస్ మమత పుట్టిన రోజు వేడుకల కోసం మిగతా వారు వచ్చారని యజమానులను నమ్మించి.. వృద్ధ దంపతులను కట్టేసి ఈ ముఠా చోరీకి పాల్పడిందని వివరించారు. ఇకపై ఇంటి యజమానులు ఎవరైనా పనిలో పెట్టుకొనేవారి వివరాలను తాము రూపొందించిన యాప్‌లో నిక్షిప్తం చేయాలని సుమతి సూచించారు. జవహర్‌నగర్‌లోని కౌకూర్ గోల్ఫ్ ఎన్‌క్లేవ్‌లో విశ్రాంత ప్రొఫెసర్ మురళీధర్ మోహన్ (68), భార్య డాక్టర్ విజయలక్ష్మీ (58) నివాసం ఉంటున్నారు. నమ్మకంగా పనికి కుదిరిన నేపాలీ దంపతులు పుట్టిన రోజు వేడుకలు చేసుకుంటామని చెప్పారు. యజమాని ఇంట్లో చోరీ చేసేందుకే నేపాలీ వాళ్లను మమత, రమేశ్ రప్పించారు. అర్ధరాత్రి దాటాక ఇంటి యజమానులు మురళీధర్, విజయలక్ష్మీ దంపతులను కట్టేసి చోరీకి పాల్పడ్డారు. దాదాపు 75 తులాల బంగారం, 20 కిలోల వెండి, రూ. 30వేల నగదు, 3 వేల డాలర్లతో నేపాలీ ముఠా పరారైంది.

# పెట్రోల్ ధరల పెంపుతో సామాన్యులపై భారం

**హైదరాబాద్‌లో సిపిఎం నిరసన ప్రదర్శన**

**బలగం టీవి, హైదరాబాద్**

పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో సామాన్యులపై నేరుగా ప్రభావం పడుతుందని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మోదీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు నశించాలి. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఆపేలా కృషిచేయాలని డిమాండ్ చేశారు. మోదీ చెబుతున్న పొదుపు మంత్రంతో దేశాభివృద్ధి ఎలా సాధ్యమని ప్రశ్నించారు. గ్యాస్ ధరల పెంపుతో ఇప్పటికే అనేక పరిశ్రమలు మూతపడి కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.దేశం నేడు తీవ్రమైన దుర్భర పరిస్థిలో ఉందని చెప్పారు. నేరం చేసేవాడు ఒకడైతే ప్రజలకు శిక్ష వేసే పరిస్థితి నేడు నెలకొందని ఆరోపించారు. అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధం ఆగితే ఈ ధరలు పెంచాల్సిన అవసరం ఉండదన్నారు. అయితే, ప్రధాన మంత్రి మోడీ యుద్ధ నివారణ చర్యలు తీసుకోకుండా, అమెరికాకు దాసోహం అయిపోయి ట్రంప్‌నకు సాష్టాంగ నమస్కారం చేస్తూ ప్రజలు ధరలను భరించాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు జ్యోతి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య, పాలడుగు భాస్కర్, మల్లు లక్ష్మి, బండారు రవికుమార్, సీనియర్ నేత డీజీ.నర్సింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# బుల్లెట్ బండి ఎక్కిన చంద్రబాబు

**బలగం టీవి, శ్రీకాకుళం**




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకాకుళం జిల్లా నర్సన్నపేటలో పర్యటించారు. 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజావేదిక సమీపంలోని స్టాళ్లను సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో 'స్వర ఆర్ట్ గ్యాలరీ'లో గిరిజనులు ప్రత్యేకంగా రూపొందించిన ఓవర్‌కోట్‌ను ఆయన కొనుగోలు చేసి ధరించారు. అనంతరం శ్రీకాకుళం జిల్లాలో పోలీసులు ఏర్పాటు చేసిన 'హెల్మెట్ బ్యాంక్'ను సందర్శించారు. పోలీసులను అభినందించిన సీఎం హెల్మెట్ ధరించి బుల్లెట్ వాహనం ఎక్కారు. ఆయన వెంట కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు ఉన్నారు.

# నిజామాబాద్ జిల్లాల్లో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు

**బలగం టీవి, హైదరాబాద్**



ఈ నెల 26న నైరుతి రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవుల మీదుగా కేరళ తీరాన్ని తాకుతాయని, అక్కడి నుంచి నాలుగైదు రోజుల్లో తెలంగాణలో ప్రవేశిస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. అయితే తెలంగాణలో మాత్రం ఎండల తీవ్ర తగ్గడం లేదు. ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ అధికారి ధర్మరాజు తెలిపారు. మహబూబ్‌నగర్, గద్వాల, నారాయణపేట జిల్లాల్లో 41-44 డిగ్రీలు, మిగతా జిల్లాల్లో 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు చెప్పారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది.

# ప్యాంటు జేబుల్లో రూ.5.5 కోట్ల బంగారం

**ఢిల్లీ విమానాశ్రయంలో భారత సంతతి వ్యక్తి అరెస్ట్**

**115 బంగారు బిస్కెట్ల స్వాధీనం**

**బలగం టీవి, హైదరాబాద్**

ప్యాంటు జేబుల్లో భారీ మొత్తంలో బంగారం దాచి అక్రమ రవాణాకు పాల్పడిన భారత సంతతి వ్యక్తిని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి సుమారు రూ.5.5 కోట్ల విలువైన 115 బంగారు బిస్కెట్లను స్వాధీనం చేసుకున్నారు. అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి ఎయిర్ ఇండియా విమానంలో ఢిల్లీకి చేరుకున్న నింది తుడు విమానాశ్రయంలో గ్రీన్ ఛానల్ మార్గం ద్వారా బయటకు వెళ్లేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో అనుమానం వచ్చిన కస్టమ్స్ ఎయిర్ ఇంటెలిజెన్స్ విభాగం అధికారులు అతడిని అడ్డుకుని తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా నిందితుడు ధరించిన ట్రౌజర్‌లో ప్రత్యేకంగా రూపొందించిన ప్యాకెట్లలో 115 బంగారు బిస్కెట్లు దాచినట్లు గుర్తించారు. అనంతరం వాటిని అధికారులు స్వాధీనం చేసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# గుజరాత్ టైటాన్స్ జోరుకు కేకేఆర్ బ్రేక్!

- వరుసగా 5 విజయాల తర్వాత టైటాన్స్ తొలి ఓటమి..
- 29 పరుగుల తేడాతో కోల్‌కతా నైట్‌రైడర్స్ ఘనవిజయం
- ఆకాశమే హద్దుగా చెలరేగిన ఫిన్ అలెన్..

**కొంపముంచిన గుజరాత్ చెత్త ఫీల్డింగ్**

**బలగం టీవి, హైదరాబాద్**

ఐపీఎల్ 2026 సీజన్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న గుజరాత్ టైటాన్స్ జోరుకు ఎట్టకేలకు బ్రేక్ పడింది. లీగ్‌లో వరుసగా 5 మ్యాచ్‌ల్లో జయభేరి మోగించిన టైటాన్స్ శనివారం నాటి పోరులో ఓటమిని చవిచూసింది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా సమష్టి ప్రదర్శనతో రాణించిన కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్) 29 పరుగుల తేడాతో టేబుల్ టాపర్ గుజరాత్‌ను మట్టికరిపించింది. ఈ విజయంతో కేకేఆర్ ప్లేఆఫ్స్ ఆశలను సజీవంగా ఉంచుకోగా, ఓటమి పాలైనప్పటికీ గుజరాత్ టైటాన్స్ పాయింట్ల పట్టికలో టాప్-2లోనే కొనసాగుతోంది.

ఫిన్ అలెన్ విధ్వంసం.. ఆల్‌టైమ్ రికార్డు స్కోరు: టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన కేకేఆర్ బ్యాటర్లు గుజరాత్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. ముఖ్యంగా ఓపెనర్ ఫిన్ అలెన్ విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 35 బంతుల్లోనే 4 ఫోర్లు, ఏకంగా 10 గగనతలా సిక్సర్లతో 93 పరుగులు చేసి సెంచరీ చేజార్చుకున్నాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన యువ బ్యాటర్ అంగ్‌క్రిష్ రఘువంశీ (44 బంతుల్లో 4 ఫోర్లు, 7 సిక్స్‌లతో 82 నాటౌట్), కామెరూన్ గ్రీన్ (28 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 52 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీలతో గుజరాత్ బౌలర్లను ఆటాడుకున్నారు. వీరిద్దరూ మూడో వికెట్‌కు నెలకొల్పిన 109 పరుగుల అజేయ భాగస్వామ్యం మ్యాచ్‌కే మలుపుగా నిలిచింది. దీంతో కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 247 పరుగుల ఆల్‌టైమ్ రికార్డు స్కోరును నమోదు చేసింది. గుజరాత్ బౌలర్లలో సిరాజ్, సాయి కిషోర్ చెరో వికెట్ పడగొట్టారు.



గిల్, బట్లర్ పోరాటం వృథా: 248 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్ టైటాన్స్ పట్టుదలగా పోరాడినప్పటికీ లక్ష్యం చాలా దూరం ఉండిపోయింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (49 బంతుల్లో 5 ఫోర్లు, 7 సిక్స్‌లతో 85), జోస్ బట్లర్ (35 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 57) మెరుపు ఇన్నింగ్స్‌లతో గెలుపు ఆశలు రేకెత్తించారు. చివర్లో సాయి సుదర్శన్ (28 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లతో 53 నాటౌట్) ధాటిగా ఆడినప్పటికీ లాంఛనం పూర్తి కాలేదు. గుజరాత్ టైటాన్స్ నిర్ణీత ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 218 పరుగులకే పరిమితమైంది. కేకేఆర్ స్పిన్నర్ సునీల్ నరైన్ (2/29) కీలక సమయంలో శుభ్‌మన్ గిల్‌ను అవుట్ చేసి మ్యాచ్‌ను కోల్‌కతా వైపు తిప్పాడు.


కొంపముంచిన నాలుగు క్యాచ్‌లు: ఈ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ ఓటమికి వారి చెత్త ఫీల్డింగే ప్రధాన కారణమైంది. ఏకంగా నాలుగు సులువైన క్యాచ్‌లను వదిలేసి భారీ మూల్యం చెల్లించుకుంది. విధ్వంసకర ప్లేయర్ ఫిన్ అలెన్ ఇచ్చిన రెండు క్యాచ్‌లను ఆరంభంలోనే నేలపాలు చేశారు. 14 పరుగుల వద్ద సిరాజ్ బౌలింగ్‌లో అలెన్ ఇచ్చిన క్యాచ్‌ను హోల్డర్ వదిలేయగా.. 33 పరుగుల వద్ద హోల్డర్ బౌలింగ్‌లో సిరాజ్ క్యాచ్ వదిలేశాడు. ఈ లక్కీ ఛాన్స్‌లతో అలెన్ 10 సిక్సర్లతో గుజరాత్ పతనాన్ని శాసించాడు. అలాగే రషీద్ ఖాన్ బౌలింగ్‌లో కామెరూన్ గ్రీన్ (23 పరుగుల వద్ద) ఇచ్చిన క్యాచ్‌ను అర్షద్ ఖాన్, అంగ్‌క్రిష్ రఘువంశీ (52 పరుగుల వద్ద) ఇచ్చిన క్యాచ్‌ను వాషింగ్టన్ సుందర్ చేజార్చారు. ఈ తప్పిదాలతో కేకేఆర్ భారీ స్కోరు సాధించగలిగింది.

**సంక్షిప్త స్కోర్లు:**

కోల్‌కతా నైట్‌రైడర్స్: 247/2 (20 ఓవర్లు) – ఫిన్ అలెన్ 93, రఘువంశీ 82నా, కామెరూన్ గ్రీన్ 52నా; మహమ్మద్ సిరాజ్ 1/45.

గుజరాత్ టైటాన్స్: 218/4 (20 ఓవర్లు) – శుభ్‌మన్ గిల్ 85, జోస్ బట్లర్ 57, సాయి సుదర్శన్ 53నా; సునీల్ నరైన్ 2/29.

ఫలితం: 29 పరుగుల తేడాతో కేకేఆర్ ఘన విజయం.



## ఐపీఎల్‌లో ట్రెండింగ్‌లో నోట్ సంబరాలు

**బలగం టీవి, హైదరాబాద్**

మొన్న రఘు శర్మ, నిన్న ఉర్విల్ పటేల్. ఈ ఐపీఎల్?లో నోట్ సంబరాలు చేసుకొని ట్రెండింగ్?లో నిలిచిన క్రికెటర్లు వీళ్లు. తాజాగా లఖ్?నవూ సూపర్ జెయింట్స్ బౌలర్ ఆకాశ్ మహారాజ్ సింగ్ కూడా అదే ట్రెండ్ ఫాలో అవుతూ మైదానంలో అలాంటి సెలబ్రేషన్సే చేసుకొని వైరల్? అయ్యాడు. అయితే ఐపీఎల్?లో ఇలా చిటీ రాసుకొచ్చి కెమెరాకు చూపిస్తూ సెలబ్రేషన్స్ చేసుకోవడంపై సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ డెల్ స్టెయిన్ స్పందించాడు. ఐపీఎల్?లో ఈ రకమైన సెలబ్రేషన్స్?కు కాలం చెల్లిందని అభిప్రాయపడ్డాడు.తాజాగా ఎకానా స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్?తో జరిగిన మ్యాచ్?లో లఖ్?నవూ సూపర్ జెయింట్స్ యువ ఆటగాడు ఆకాశ్ మహారాజ్ సింగ్ అదరగొట్టాడు. మూడు వికెట్లు తీసి చెన్నై టాపార్డర్?ను కుప్పకూల్చాడు. అతడు వరుసగా గైక్వాడ్, శాంసన్, ఉర్విల్ పటేల్?ను పెవిలియన్?కు చేర్చాడు. తొలుత 3.4 ఓవర్ వద్ద గైక్వాడ్?ను క్యాచౌట్ చేయగానే తన జేబులో నుంచి ఓ కాగితం చీటీని బయటకు తీసి కెమెరాకు చూపించాడు. ఇది వైరల్?గా మారింది. అయితే ఇటీవల కాలంలో ఐపీఎల్?లో యంగ్ ప్లేయర్లు చేసుకుంటున్న నోట్ సంబరాలపై స్టెయిన్ స్పందించాడు.ఆ కాగితాలను పక్కన పెట్టేయాల్సిన సమయం వచ్చిందని స్టెయిన్ అన్నాడు. ఆ నోట్స్ సంబరాలు ఇప్పుడు ట్రెండింగ్‌లో లేవని, క్రికెట్?లో ఈ సెలబ్రేషన్ ఏనాడు ఫ్యాషన్ కాదని పేర్కొన్నాడు. ఈ మేరకు ఓ ట్వీట్? షేర్ చేశాడు. 'ఇకపై ఆ కాగితాలను (చిటీలను) పక్కన పెట్టేసే సమయం వచ్చింది. ఇప్పుడు ఎక్కడ కూడా అలాంటి సెలబ్రేషన్ ట్రెండింగ్‌లో లేదు. నిజం చెప్పాలంటే, క్రికెట్?లో అసలు అది ట్రెండింగ్ కూడా కాదు' అని పోస్ట్?లో రాసుకొచ్చాడు. దీనిపై నెటిజన్లు కూడా పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. 'ఒకరిద్దరు అయితే ఫర్వాలేదు, కానీ ప్రతీ ఒక్కరూ ఇలా సంబరాలు చేసుకుంటే స్పెషల్?గా ఏమీ అనిపించడం లేదు' అని ఓ యూజర్ కామెంట్ చేశారు.అయితే తాను కెమెరాకు చూపించిన నోట్?లో ఏముందో ఆకాశ్ మ్యాచ్ అనంతరం వెల్లడించాడు. అది తనకు మోటివేషన్ కోసమే జేబులో ఉంచుకున్నట్లు చెప్పాడు. 'ఆ నోట్?లో అక్కి ఆన్ ఫైర్! టీ20 క్రికెట్?లో వికెట్లు తీయడం ఎలాగో ఆకాశ్?కు బాగా తెలుసు! అని రాసి ఉంది. అది నాకు ప్రేరణ ఇస్తుంది. కేవలం ఓ మోటివేషన్ కోసమే అది జేబులో ఉంచుకుంటా. అంతకంటే పెద్ద స్టోరీ ఏమీ లేదు. ఆడుతున్నపుడు నాకు స్ఫూర్తిని కలిగించడానికే నేను దాన్ని చూపెట్టాను' అని అకాశ్ చెప్పాడు. కాగా, ఈ మ్యాచ్?లో ఆకాశ్? 4 ఓవర్లు వేసి 26 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీసి విజయంలో కీలక పాత్ర పోషించాడు.గతేడాది సన్?రైజర్స్ బ్యాటర్ అభిషేక్ శర్మ ఈ రకమైన నోట్ సంబరాలను ప్రారంభించాడు. పంజాబ్ కింగ్స్?తో మ్య?చ్?లో సెంచరీ బాదిన తర్వాత ఆరెంజ్ ఆర్మీ ఫ్యాన్స్ కోసం ఓ నోట్ రాసుకొచ్చి దాన్ని కెమెరాకు చూపించాడు. అలా మొదలైన ఈ ట్రెండ్?ను ఈ సీజన్?లో ముంబయి బౌలర్ రఘు శర్మ, సీఎస్కే బ్యాటర్ ఉర్విల్ పటేల్, తాజాగా ఆకాశ్ కొనసాగించారన్నమాట!

## రిషబ్ పంత్‌కు బీసీసీఐ బిగ్ షాక్!



**బలగం టీవి, హైదరాబాద్**

సీఎస్కేతో జరిగిన కీలక మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ అద్భుత విజయాన్ని సాధించింది. లక్నో జట్టు గెలిచినా ఆ జట్టు కెప్టెన్ రిషబ్ పంత్ కు బీసీసీఐ బిగ్ షాక్ ఇచ్చింది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు గానూ పంత్‌పై బీసీసీఐ క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. లక్నోలోని ఎకానా స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ రిషబ్ పంత్ కు రూ.12 లక్షల జరిమానా విధించింది.

ఐపీఎల్ ప్రవర్తన నియమావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం కనీస ఓవర్ రేట్ నిబంధనలను పాటించడంలో విఫలమైనందుకు రిషబ్ పంత్‌ను దోషిగా తేల్చారు. లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు ఈ సీజన్లో ఇది మొదటి తప్పిదం కావడంతో కేవలం కెప్టెన్‌కు మాత్రమే రూ. 12 లక్షల జరిమానాతో సరిపెట్టారు. ఒకవేళ ఇదే తప్పు మళ్లీ పునరావృతమైతే జరిమానా మొత్తం పెరగడంతో పాటు జట్టులోని మిగిలిన సభ్యులకు కూడా మ్యాచ్ ఫీజులో కోత పడే అవకాశం ఉంటుంది. ఈ సీజన్ ముగియడానికి మరో 15 రోజులు మాత్రమే ఉండటంతో మ్యాచ్‌ల తీవ్రత దృష్ట్యా బౌలింగ్ సమయాన్ని నియంత్రించడం కెప్టెన్లకు పెద్ద సవాలుగా మారింది.ఈ మ్యాచ్‌లో లక్నో జట్టు 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించడంపై కెప్టెన్ రిషబ్ పంత్ సంతోషం వ్యక్తం చేశాడు. మ్యాచ్ అనంతరం జరిగిన ప్రెజెంటేషన్‌లో రిషబ్ పంత్ మాట్లాడుతూ.. ఈ విజయం జట్టు నైతిక స్థైర్యాన్ని ఎంతగానో పెంచిందని అన్నాడు. ఈ సీజన్ ఎలా ముగిసినా సరే, లక్నో జట్టుగా గర్వపడేలా ఆడటమే తమ లక్ష్యమని స్పష్టం చేశాడు. అలాగే జట్టులోని ఆటగాళ్లందరికీ స్పష్టమైన బాధ్యతలు అప్పగించడం వల్లే ఈ విజయం సాధ్యమైందని, తీవ్రమైన ఒత్తిడి ఉండే ఇలాంటి టోర్నమెంట్లలో వ్యూహాలను చాలా సరళంగా ఉంచుకోవడం ముఖ్యమని పంత్ పేర్కొన్నాడు. ఇదే క్రమంలో లక్నో పేసర్ ఆకాష్ సింగ్ ప్రదర్శనను రిషబ్ పంత్ ప్రత్యేకంగా అభినందించాడు. ఆకాష్ సింగ్ ప్లాన్స్ మార్చకుండా క్రమశిక్షణతో బౌలింగ్ చేశాడని, అతని కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని కొనియాడాడు. అలాగే టాక్టికల్ నిర్ణయాల్లో భాగంగా ఇద్దరు విదేశీ ఆటగాళ్లను ఓపెనర్లుగా పంపి, నికోలస్ పూరన్‌ను వన్ డౌన్‌లో (నంబర్ 3) బ్యాటింగ్‌కు పంపాలనే వ్యూహం కూడా తమకు బాగా కలిసివచ్చిందని రిషబ్ పంత్ వివరించాడు.

## టీమిండియాలో భారీ మార్పులు..!

**బలగం టీవి, హైదరాబాద్**

2025 ఛాంపియన్స్ ట్రోఫీ ఘన విజయం తర్వాత భారత వన్డే జట్టు ప్రదర్శన గ్రాఫ్ ఒక్కసారిగా పడిపోయింది. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో పరాజయం, ఆ తర్వాత పర్యటనకు వచ్చిన న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాభవం అభిమానులను తీవ్రంగా నిరాశపరిచాయి. ఈ నేపథ్యంలో అఫ్గానిస్తాన్‌తో జరిగే వన్డే సిరీస్ భారత్‌కు అత్యంత కీలకంగా మారింది. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని, సెలెక్టర్లు ఇప్పటి నుంచే జట్టును పునర్నిర్మించే పనిలో పడ్డారు. దీనిలో భాగంగానే దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణించిన యువ ఆటగాళ్లకు ఈ సిరీస్‌లో పెద్దపీట వేయబోతున్నట్లు సమాచారం. కర్ణాటకకు చెందిన ఎడమచేతి వాటం బ్యాటర్ దేవదత్ పడిక్కల్ గత కొంతకాలంగా సెలెక్టర్ల తలుపు తడుతూనే ఉన్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో అతడు సృష్టించిన పరుగుల సునామీ చూస్తే ఎవరైనా ముక్కున వేలేసుకోవాల్సిందే.కేవలం తొమ్మిది మ్యాచ్‌ల్లోనే 90కి పైగా సగటుతో 725 పరుగులు సాధించి, టోర్నీలోనే రెండో అత్యధిక రన్ స్కోరర్‌గా నిలిచాడు. ఇందులో నాలుగు భారీ సెంచరీలు ఉండటం విశేషం. ప్రస్తుతం టీమిండియా రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ హ్యామ్‌స్ట్రింగ్ గాయంతో పూర్తిగా ఫిట్‌గా లేకపోవడంతో, అఫ్గాన్ సిరీస్‌లో శుభ్‌మన్ గిల్‌తో కలిసి పడిక్కల్ ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.భారత జట్టులోకి మరో వికెట్ కీపర్ బ్యాటర్‌ను తీసుకోవాలని యాజమాన్యం గట్టిగా భావిస్తోంది. ఈ రేసులో అందరికంటే ముందు వరుసలో ఉన్నాడు ఇషాన్ కిషన్. దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వేట సాగించిన కిషన్, 2026 టీ20 ప్రపంచకప్ విజయంలోనూ కీలక పాత్ర పోషించాడు. మధ్య ఓవర్లలో స్పిన్నర్లపై విరుచుకుపడుతూ వేగంగా పరుగులు రాబట్టడంలో కిషన్ దిట్ట. కేఎల్ రాహుల్ మొదటి ఛాయిస్ కీపర్‌గా ఉన్నప్పటికీ, కిషన్ రూపంలో ఒక ఎడమచేతి వాటం దూకుడున్న బ్యాటర్ జట్టుకు అదనపు బలాన్ని ఇస్తాడనడంలో సందేహం లేదు. వన్డేల్లో 27 మ్యాచ్‌లాడి 42 సగటుతో ఒక డబుల్ సెంచరీతో సహా 933 పరుగులు చేసిన ఘనమైన రికార్డు ఇషాన్ సొంతం. ఐపీఎల్ 2026 కనుగొన్న అద్భుత వజ్రం ప్రిన్స్ యాదవ్. తన బుల్లెట్ లాంటి వేగంతో ప్రత్యర్థి బ్యాటర్లను బెంబేలెత్తించడం ఇతడి శైలి. ఈ సీజన్‌లో విరాట్ కోహ్లిని అవుట్ చేసిన తీరే ఇతడి నైపుణ్యానికి నిదర్శనం. కేవలం ఐపీఎల్‌లోనే కాకుండా విజయ్ హజారే ట్రోఫీలోనూ ప్రిన్స్ సత్తా చాటాడు.టోర్నీలో 18 వికెట్లతో టాప్-5 బౌలర్లలో ఒకడిగా నిలిచాడు. 2027 ప్రపంచకప్ దక్షిణాఫ్రికాలోని బౌన్సీ పిచ్‌లపై జరగనుంది. అలాంటి పిచ్‌లపై ప్రత్యర్థులను భయపెట్టే ఎక్స్‌ప్రెస్ పేసర్ భారత్‌కు ఎంతో అవసరం. ఆ లోటును భర్తీ చేయగల సత్తా ప్రిన్స్ యాదవ్‌కు ఉంది. అందుకే అతడిని వన్డే జట్టులోకి తీసుకురావాలని సెలెక్టర్లు భావిస్తున్నారు. అఫ్గానిస్తాన్‌తో జరిగే వన్డే సిరీస్ టీమిండియా భవిష్యత్తుకు దిక్సూచి లాంటిది. పాత తప్పులను సరిదిద్దుకుంటూ, యువ రక్తాన్ని జట్టులోకి ఆహ్వానించి కొత్త శకానికి నాంది పలకడానికి ఇది సరైన సమయం. దేవదత్ పడిక్కల్ క్లాస్ బ్యాటింగ్, ఇషాన్ కిషన్ మాస్ పవర్, ప్రిన్స్ యాదవ్ బుల్లెట్ వేగం తోడైతే భారత జట్టు వన్డేల్లో మళ్లీ నంబర్ వన్ స్థానాన్ని కైవసం చేసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. సెలెక్టర్ల సాహసోపేత నిర్ణయాలు ఎలాంటి ఫలితాలను ఇస్తాయో చూడాలి.

## కెనడా క్రికెట్ బోర్డుకు ఐసీసీ ఊహించని షాక్

**బలగం టీవి, హైదరాబాద్**



కెనడా క్రికెట్ బోర్డుకు ఐసీసీ ఊహించని షాక్ ఇచ్చింది. ఆ దేశ క్రికెట్ బోర్డులో చోటుచేసకున్న పరిపాలనా లోపాలు, అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఐసీసీ కఠిన నిర్ణయం తీసుకుంది. క్రికెట్ కెనడాకు అందాల్సిన నిధులను రాబోయే 6 నెలల పాటు నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత కొంతకాలంగా కెనడా క్రికెట్ పాలనలో జరుగుతున్న అంతర్గత వివాదాలు, ఐసీసీ నిబంధనల ఉల్లంఘనలపై జరిపిన విచారణల అనంతరం ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతానికి ఈ నిర్ణయం వల్ల కెనడా క్రికెట్ మ్యాచ్ లపై తక్షణ ప్రభావం పడకపోయినప్పటికీ.. ఆర్థికంగా ఆ బోర్డు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉంది.కెనడా క్రికెట్ బోర్డు పూర్తిగా ఐసీసీ ఇచ్చే నిధులపైనే ఆధారపడి నడుస్తోంది. కెనడా క్రికెట్ బోర్డు వార్షికాదాయంలో దాదాపు 63 శాతం వాటా నేరుగా ఐసీసీ ఫండింగ్ ద్వారానే వస్తుంది. 2024 ఆర్థిక సంవత్సర లెక్కల ప్రకారం బోర్డు మొత్తం రాబడి సుమారు 5.7 మిలియన్ కెనడియన్ డాలర్లు (దాదాపు రూ. 40 కోట్లు) కాగా.. అందులో ఐసీసీ నుంచే ఏకంగా 3.6 మిలియన్ కెనడియన్ డాలర్లు వచ్చాయి. ఇప్పుడు ఈ నిధులన్నీ ఆరు నెలల పాటు ఆగిపోనుండటంతో బోర్డు నిర్వహణ కెనడాకు అత్యంత భారంగా మారనుంది.నిధుల నిలిపివేతకు గల ఖచ్చితమైన కారణాలను ఐసీసీ అధికారికంగా ప్రకటించనప్పటికీ.. కెనడాకు చెందిన 'ద ఫిఫ్త్ ఎస్టేట్' అనే ఇన్వెస్టిగేటివ్ ప్రోగ్రామ్ బయటపెట్టిన నిజాలు దీనికి కారణమని తెలుస్తోంది. బోర్డులో ఆర్థిక అవకతవకలు, ఐసీసీ పాలసీల ఉల్లంఘనలపై ఈ ప్రోగ్రామ్ ఒక డాక్యుమెంటరీని విడుదల చేసింది. అంతేకాకుండా గత టీ20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్‌తో కెనడా ఆడిన మ్యాచ్‌పై ఐసీసీ యాంటీ కరప్షన్ యూనిట్ (ఏసీయూ) ప్రస్తుతం దర్యాప్తు చేస్తోంది. మరోవైపు, కెనడా మాజీ కోచ్ ఖుర్రం చౌహాన్ మాట్లాడిన ఒక ఆడియో లీక్ అవ్వడం కూడా బోర్డును మరింత ఇరకాటంలో పడేసింది. జాతీయ జట్టు సెలక్షన్‌లో కొందరు నిర్దిష్ట ఆటగాళ్లనే ఎంపిక చేయాలంటూ బోర్డు సీనియర్ అధికారులు తనపై ఒత్తిడి తెచ్చారని, మ్యాచ్ ఫిక్సింగ్ ప్రయత్నాలు కూడా జరిగాయని ఆ ఆడియోలో ఆయన ఆరోపించడం సంచలనంగా మారింది. ఈ వివాదాలపై కెనడా క్రికెట్ మీడియా మేనేజర్ జిమ్మీ శర్మ స్పందిస్తూ.. ప్రస్తుత బోర్డుకు ఇవన్నీ గత పాలకులు చేసిన తప్పుల వల్ల వారసత్వంగా వచ్చాయని వెల్లడించారు. బోర్డులో ఉన్న పరిపాలనా లోపాలు, ఆర్థిక నియంత్రణ లోపాలను సరిదిద్దడానికి తాము పూర్తిగా కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఐసీసీ గానీ, కెనడా క్రికెట్ బోర్డు గానీ ఈ సస్పెన్షన్‌పై ఇంకా పూర్తి స్థాయి అధికారిక ప్రకటనలు విడుదల చేయాల్సి ఉంది.

## అన్షుల్ కాంబోజ్ చెత్త రికార్డు

**బలగం టీవి, హైదరాబాద్**



ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ యువ పేసర్ అన్షుల్ కాంబోజ్ అత్యంత ఘోరమైన ప్రదర్శనతో వార్తల్లో నిలిచాడు. లక్నోలో లక్నో సూపర్ జెయింట్స్ తో జరిగిన మ్యాచ్‌లో ఆయన బౌలింగ్ పూర్తిగా లయ తప్పింది. ఈ మ్యాచ్‌లో చెన్నై 7 వికెట్ల తేడాతో ఓడిపోగా, కాంబోజ్ కేవలం 2.4 ఓవర్లు మాత్రమే వేసి ఏకంగా 63 పరుగులు సమర్పించుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలోనే ఒక సీఎస్కే బౌలర్ ఇచ్చిన అత్యధిక పరుగుల జాబితాలో ఇది రెండో స్థానంలో నిలిచింది. కట్టుదిట్టంగా బౌలింగ్ చేయాల్సిన చోట భారీగా పరుగులు ఇవ్వడం జట్టు ఓటమిని శాసించింది. ఈ చేదు రికార్డు కాంబోజ్ కెరీర్‌లో ఒక మాయని మచ్చగా మిగిలిపోనుంది. చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగులు ఇచ్చిన బౌలర్ల లిస్టు చూస్తే, 2025లో ఆర్‌సీబీపై ఖలీల్ అహ్మద్ 3 ఓవర్లలో 65 పరుగులు ఇచ్చి మొదటి స్థానంలో ఉన్నాడు. ఇప్పుడు అన్షుల్ కాంబోజ్ 2.4 ఓవర్లలో 63 పరుగులు ఇచ్చి రెండో స్థానానికి చేరాడు. ఆ తర్వాత స్థానాల్లో లుంగీ ఎన్గిడి (2021లో ముంబైపై 4 ఓవర్లలో 62 పరుగులు), శార్దూల్ ఠాకూర్ (2024లో ఆర్‌సీబీపై 4 ఓవర్లలో 61 పరుగులు), సిమర్‌జీత్ సింగ్ (2024లో గుజరాత్ పై 4 ఓవర్లలో 60 పరుగులు) ఉన్నారు. మూడు లేదా అంతకంటే తక్కువ ఓవర్లు వేసి 60 కంటే ఎక్కువ పరుగులు ఇచ్చిన రెండో ఐపీఎల్ బౌలర్‌గా కూడా కాంబోజ్ అపకీర్తిని మూటగట్టుకున్నాడు.

ఈ మ్యాచ్‌లో లక్నో బ్యాటర్లు కాంబోజ్‌ను టార్గెట్ చేస్తూ చెలరేగిపోయారు. ఒకే ఐపీఎల్ మ్యాచ్‌లో రెండు వేర్వేరు ఓవర్లలో నాలుగు సిక్సర్లు బాదబడిన మొదటి బౌలర్‌గా ఆయన నిలిచాడు. కాంబోజ్ వేసిన మొత్తం 16 బంతుల్లో 11 బంతులు ఫోర్లు లేదా సిక్సర్లుగా మారాయి. అంటే ఆయన వేసిన బంతుల్లో 68.75 శాతం బౌండరీల రూపంలోనే వెళ్ళాయి. ఈ ఇన్నింగ్స్‌లో ఆయన మొత్తంగా 8 సిక్సర్లు ఇచ్చాడు. దీనితో ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు ఇచ్చిన బౌలర్‌గా 2023లో కోల్‌కతాపై యష్ దయాల్ నెలకొల్పిన రికార్డును కాంబోజ్ సమం చేశాడు. కనీసం రెండు ఓవర్లు వేసిన బౌలర్లలో బౌండరీల శాతం పరంగా కేవలం వాషింగ్టన్ సుందర్ (2024లో ఢిల్లీపై 12 బంతుల్లో 10 బౌండరీలు) మాత్రమే ఇతనికంటే వెనుక ఉన్నాడు.అన్షుల్ కాంబోజ్ కెరీర్‌లోనే అత్యంత కఠినమైన క్షణం లక్నో ఇన్నింగ్స్ 17వ ఓవర్లలో ఎదురైంది. లక్నో స్టార్ హిట్టర్ నికోలస్ పూరన్ క్రీజులోకి వచ్చి కాంబోజ్ బౌలింగ్‌ను చీల్చి చెండాడాడు. ఆ ఓవర్లలో వరుసగా నాలుగు భారీ సిక్సర్లు బాదడం ద్వారా లక్నో రన్ ఛేజ్‌ను చాలా ఈజీగా ముగించాడు. లైన్ అండ్ లెంగ్త్ లేకుండా వేసిన బంతులను పూరన్ మైదానం నలుమూలలా సిక్సర్లుగా మలిచాడు. ఈ ఓవర్ తోనే చెన్నై గెలుపు ఆశలు పూర్తిగా ఆవిరైపోయాయి. యువ బౌలర్ అయిన కాంబోజ్ ఒత్తిడిని తట్టుకోలేక విఫలం కావడం సోషల్ మీడియాలో కూడా చర్చనీయాంశంగా మారింది. రాబోయే మ్యాచ్‌ల్లో ఈ తప్పులను సరిదిద్దుకుని ఆయన ఎలా పుంజుకుంటాడో చూడాలి.

## టైటిల్ గెలవాలంటే ఆటగాళ్ళు రాణించాలి

**గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్**

**బలగం టీవి, హైదరాబాద్**

బ్యాటర్లతో మ్యాచ్‌లు గెలవచ్చని, టైటిల్ గెలవాలంటే మాత్రం బౌలర్లు రాణించాలని గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అన్నాడు. అదృష్టవశాత్తు ఈ సీజన్‌లో తమ బౌలర్లు అదరగొడుతున్నాడని తెలిపాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్)తో ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది.ఈ సందర్భంగా మాట్లాడిన శుభ్‌మన్ గిల్ పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే బౌలింగ్ ఎంచుకున్నానని చెప్పాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. పిచ్‌పై తేమ ఉన్నట్లు కనిపిస్తుంది. నిన్న వర్షం పడటంతో పిచ్ కొంచెం జిగటగా ఉంది. సెకండ్ ఇన్నింగ్స్ సమయంలో పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారవచ్చు. మా బౌలర్ల అసాధారణ ప్రదర్శనతో వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో గెలిచాం.మా బౌలర్లను మేం నమ్ముతున్నాం. బ్యాటర్లు మ్యాచ్‌లు గెలిపించవచ్చు. కానీ టైటిల్ గెలవాలంటే బౌలింగ్ విభాగం ఫామ్‌లో ఉండాలి. అదృష్టవశాత్తూ మా బౌలర్లు అద్భుతంగా రాణిస్తున్నారు. ఈ సీజన్‌లో మా బౌలింగ్ విభాగం అత్యుత్తమంగా ఉంది. మాకు మంచి మూమెంటమ్ లభించింది. మా నిలకడైన ప్రదర్శనను కొనసాగించాలి.ప్రస్తుతం ఏ జట్టును తక్కువ అంచనా వేసే దశ కాదు. మేం తదుపరి రెండు మ్యాచ్‌లు గెలిచి టాప్-2లో నిలవాలనుకుంటున్నాం. టాప్-2లో నిలిస్తే అదనపు ప్రయోజనం చేకూరుతోంది. మరో మ్యాచ్ ఆడే అవకాశం దక్కుతుంది. ఆ మ్యాచ్ ఆడే పరిస్థితి రాకూడదని మేం కోరుకుంటున్నాం. కానీ ఆ ఆప్షన్ ఉండటం వల్ల సహజంగా ఆడే అవకాశం లభిస్తుంది. ఈ మ్యాచ్‌లో మేం మా విన్నింగ్ కాంబినేషన్‌తో బరిలోకి దిగుతున్నాం.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు.మరోవైపు టాస్ గెలిస్తే బౌలింగ్ ఎంచుకునేవాళ్లమని కేకేఆర్ కెప్టెన్ అజింక్యా రహానే అన్నాడు. పిచ్‌లో తేమ ఉన్నప్పటికీ, గాలులు వీస్తున్నాయని, సెకండ్ ఇన్నింగ్స్‌లో పెద్దగా మార్పు ఉండే అవకాశం లేదన్నాడు. తాము ఇంకా మూడు మ్యాచ్‌లు గెలవాలని, ఒక్కో మ్యాచ్ గెలిచి, ఆ తర్వాత ఏం జరుగుతుందో చూడాలన్నాడు. గత ఐదు మ్యాచ్‌ల్లో నాలుగు గెలవడం సంతోషంగా ఉందని, తమ జట్టు కాంబినేషన్ కూడా సెట్ అయ్యిందన్నాడు.

## కోహ్లి, ధోనీ సరసన సునీల్ నరైన్..

**బలగం టీవి, హైదరాబాద్**



ధనాధన్ లీగ్‌లో భాగంగా ఈడెన్ గార్డెన్స్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్ నరైన్ కెరీర్‌లో ఒక మధుర జ్ఞాపకంగా మిగిలిపోనుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున అతడికి ఇది 200వ ఐపీఎల్ మ్యాచ్. లీగ్ చరిత్రలో ఒకే జట్టు తరపున ఈ మైలురాయిని అందుకున్న నలుగురు అగ్రశ్రేణి ఆటగాళ్ల జాబితాలోకి నరైన్ చేరిపోయాడు. నిలకడకు, జట్టుపై ఉన్న విధేయతకు ప్రతీకగా నిలిచిన ఆటగాళ్లు మాత్రమే ఈ ఘనత సాధించారు.2008 తొలి సీజన్ నుంచి బెంగళూరు జట్టుతోనే ఉన్న విరాట్ కోహ్లి ఈ జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతుండగా, ఆ తర్వాత ధోనీ, రోహిత్ శర్మ వంటి భారతీయ క్రికెట్ దిగ్గజాలు ఉన్నారు. ఇప్పుడు వీరి సరసన ఓ విదేశీ ఆటగాడిగా నరైన్ నిలవడం అతడి అంకితభావానికి నిదర్శనం. సునీల్ నరైన్ కేవలం మ్యాచ్‌లు ఆడటమే కాదు, కోల్‌కతా జట్టుకు ఎన్నో అద్భుత విజయాలను అందించాడు. ఐపీఎల్ కెరీర్ మొత్తంలో అతడు ఇప్పటివరకు 203 వికెట్లు పడగొట్టాడు. ఇందులో కేవలం 19 పరుగులిచ్చి 5 వికెట్లు తీయడం అతడి అత్యుత్తమ ప్రదర్శన. బ్యాటర్లను ఉక్కిరిబిక్కిరి చేస్తూ కేవలం 6.78 ఎకానమీతో బౌలింగ్ చేయడం నరైన్‌కే చెల్లింది. లోయర్ ఆర్డర్‌లో వచ్చి మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడే పించ్ హిట్టర్‌గానూ జట్టుకు ఎన్నో సేవలు అందించాడు. ప్రస్తుత సీజన్‌లోనూ నరైన్ తనదైన శైలిలో రాణిస్తున్నాడు. ఆడిన పది మ్యాచ్‌ల్లో 11 వికెట్లు తీసినప్పటికీ, అతడి ఎకానమీ రేటు 6.64గా ఉండటం గమనార్హం. పరుగులు వరదలా పారుతున్న ఈ లీగ్‌లో ఇంత తక్కువ ఎకానమీతో బౌలింగ్ చేయడం విశేషం. ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ జట్లతో జరిగిన మ్యాచ్‌లలో రెండేసి వికెట్లు తీసి ప్రత్యర్థి బ్యాటర్ల జోరుకు అడ్డుకట్ట వేశాడు. వ్యక్తిగతంగా సునీల్ నరైన్ అద్భుత మైలురాయిని అందుకున్నప్పటికీ, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు పరిస్థితి మాత్రం ప్రస్తుతం అంత ఆశాజనకంగా లేదు. ప్లేఆఫ్స్ రేసులో ఆ జట్టు ఉనికి ఇప్పుడు చెదిరిపోయే స్థితికి చేరింది. బెంగళూరుతో జరిగిన కీలక మ్యాచ్‌లో ఓడిపోవడంతో కేకేఆర్ అవకాశాలు క్లిష్టంగా మారాయి. సమీకరణాల ప్రకారం కోల్‌కతా జట్టు టోర్నీలో నిలవాలంటే ఇకపై ఆడబోయే మిగిలిన మూడు మ్యాచ్‌ల్లోనూ భారీ తేడాతో విజయం సాధించాలి. అంతటితో ఆగకుండా, మిగిలిన జట్ల గెలుపోటములు, నెట్ రన్ రేట్ వంటి ఎన్నో లెక్కలు కోల్‌కతాకు అనుకూలంగా రావాల్సి ఉంటుంది. మిగతా జట్లు మెరుగైన ఫామ్, రన్ రేట్‌తో దూసుకుపోతుండటంతో, ఈ సీజన్‌లో కోల్‌కతా ప్లేఆఫ్స్‌కు చేరడం దాదాపు అసాధ్యమనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. సమిష్టి ప్రదర్శన లేక జట్టు లీగ్ దశలోనే నిష్క్రమించే ప్రమాదంలో ఉన్నప్పటికీ, సునీల్ నరైన్ సాధించిన ఈ మైలురాయి మాత్రం కేకేఆర్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది. ఒకే జట్టును నమ్ముకుని, సుదీర్ఘ కాలం పాటు ఆ ఫ్రాంచైజీకి వెన్నుముకగా నిలవడం సామాన్యమైన విషయం కాదు. కోల్‌కతా అభిమానుల గుండెల్లో నరైన్ ఎప్పటికీ ఒక అజేయమైన 'మిస్టరీ కింగ్'గానే నిలిచిపోతాడు.

## చెన్నై ప్లేఆఫ్స్ ఆశలకు గట్టి దెబ్బ!

**బలగం టీవి, హైదరాబాద్**

ఐపీఎల్ 2026 సీజన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ ప్లేఆఫ్స్ ఆశలకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. శుక్రవారం లక్నో వేదికగా జరిగిన మ్యాచ్‌లో రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలోని సీఎస్కే జట్టు లక్నో సూపర్ జెయింట్స్ చేతిలో 7 వికెట్ల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ ఓటమితో చెన్నై పాయింట్ల పట్టికలో ఆరో స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం చెన్నై ఖాతాలో 12 పాయింట్లు ఉన్నాయి. రాజస్థాన్ రాయల్స్ కూడా సమాన పాయింట్లతో ఉన్నప్పటికీ, నెట్ రన్ రేట్ తక్కువగా ఉండటం వల్ల చెన్నై ఒక స్థానాన్ని కోల్పోవాల్సి వచ్చింది. లక్నో చేతిలో ఊహించని రీతిలో ఓడిపోవడం చెన్నై ఫ్యాన్స్‌ను తీవ్ర నిరాశకు గురిచేసింది. ఈ ఓటమి తర్వాత చెన్నై సూపర్ కింగ్స్ ముందున్న సమీకరణాలు చాలా కష్టంగా మారాయి. సీఎస్కే ఇంకా రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ రెండు మ్యాచ్‌లలో వారు సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ జట్లతో తలపడనున్నారు. ఒకవేళ చెన్నై ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధిస్తే 14 మ్యాచ్‌లకు గానూ 16 పాయింట్లు సాధిస్తుంది. టాప్ 4 లో నిలిచి ప్లేఆఫ్స్ బెర్త్ ఖరారు చేసుకోవడానికి 16 పాయింట్లు సాధారణంగా సరిపోతాయి. అయితే ప్రస్తుతం టోర్నీలో ఐదు జట్లకు 16 లేదా అంతకంటే ఎక్కువ పాయింట్లు సాధించే అవకాశం ఉండటం వల్ల చెన్నైకి తీవ్రమైన పోటీ ఎదురవుతుంది. ఒకవేళ రాబోయే రెండు మ్యాచ్‌ల్లో ఒక్కటి మాత్రమే గెలిస్తే చెన్నై 14 పాయింట్లతోనే ఆగిపోతుంది. ఆ పరిస్థితిలో ప్లేఆఫ్స్ చేరడం దాదాపు అసాధ్యం అవుతుంది. అప్పుడు మిగిలిన జట్ల మ్యాచ్ ఫలితాలు, నెట్ రన్ రేట్ పైనే పూర్తిగా ఆధారపడాల్సి ఉంటుంది. ఈ ఘోర పరాజయంపై చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మ్యాచ్ అనంతరం స్పందించాడు. "ప్రస్తుతం మా ముందున్న మొదటి ఛాలెంజ్ చెన్నై చేరుకోవడం, ఎందుకంటే ఇది చాలా లాంగ్ ఫ్లైట్. ఆ తర్వాత మేము హోమ్ గ్రౌండ్ లో ప్రాక్టీస్ చేసి, ఏయే విభాగాల్లో ఇంప్రూవ్ అవ్వాలో వాటిపై ఫోకస్ పెడతాము. చెన్నై పిచ్ కండిషన్స్ కు త్వరగా అలవాటు పడటం ముఖ్యం. మా ముందున్న లెక్కలు చాలా సింపుల్. ఇకపై మేము ఆడే ప్రతి మ్యాచ్‌ను ఖచ్చితంగా గెలవాలి. ఇందులో ఎలాంటి కన్ఫ్యూజన్ లేదు, అంతా చాలా స్పష్టంగా ఉంది. ఆందోళన చెందాల్సిన పని లేదు, మాకు ఒక మంచి రోజు కలిసి వస్తే చాలు. ఎవరైతే ఫామ్ లో ఉంటారో వారు మ్యాచ్‌ను గెలిపించేలా ఆడాలి. రాబోయే మ్యాచ్‌ల్లో ఖచ్చితంగా పుంజుకుంటామనే నమ్మకం ఉంది" అని రుతురాజ్ ధీమా వ్యక్తం చేశాడు.ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది.

# ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి..

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :**



ధాన్యం సేకరణ ప్రక్రియలో నిమగ్నమైన అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండి, క్షేత్ర స్థాయిలో కొనుగోళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో కలిసి ఆర్డీఓలు, పౌర సరఫరాలు, వ్యవసాయం, సహకారం, గ్రామీణాభివృద్ధి, రవాణా, మెప్మా, మార్కెటింగ్, మార్క్‌ఫెడ్, కార్మిక శాఖల అధికారులు, మండల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఏపీఎంలు, ప్యాక్స్ సెక్రటరీలతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధాన్యం కొనుగోళ్ల వేగం, రవాణా, హమాలీల సంఖ్య పెంపు, అన్‌లోడింగ్, రైతుల ఇబ్బందుల నివారణ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ

జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని వెంటనే తూకం వేసి, ఆ బస్తాలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా మిల్లులు, గోదాములకు తరలించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు . కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని, ఒకవేళ వాహనాలను సమకూర్చడంలో విఫలమైతే సంబంధిత కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని రవాణా అధికారులను ఆదేశించారు. కేంద్రాల్లో డిమాండ్‌కు అనుగుణంగా ఎప్పటికప్పుడు లారీలను ఏర్పాటు చేయాలన్నారు.

ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియలు సజావుగా సాగడానికి హమాలీల కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. అవసరమైన చోట హమాలీల సంఖ్యను పెంచాలని, వారికి కేంద్రాల వద్ద అన్ని రకాల కనీస సౌకర్యాలు కల్పించి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతుల నుండి సేకరించిన ధాన్యానికి సంబంధించిన వివరాలను ఆన్‌లైన్ ట్యాబ్ ఎంట్రీ చేయడంలో ఎలాంటి ఆలస్యం చేయవద్దని హెచ్చరించారు. ఏపీఎంలు ఈ ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించి, తమ పరిధిలోని కేంద్రాల నిర్వాహకులు ఎంట్రీలను వేగవంతం చేసేలా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వద్ద తలెత్తే ఇబ్బందులను అధిగమించడానికి రెవెన్యూ, ఇతర శాఖల సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలని కోరారు. క్షేత్ర స్థాయిలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయడానికి అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా పనిచేయాలని, సెలవు రోజుల్లో సైతం క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. అధికారులు, తహసీల్దార్లు, మండల ప్రత్యేకాధికారులు నిరంతరం కేంద్రాలను తనిఖీ చేస్తూ, క్షేత్ర స్థాయి పర్యటనల ద్వారానే సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు.

## వరుస దొంగతనాలతో రైతుల్లో ఆందోళన

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**బలగం టీవీ,ఎల్లారెడ్డిపేట :**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామ శివారులో రైతుల పొలాల దగ్గర నుంచి వైరు మోటార్లు దొంగలు ఎత్తుకెళ్లడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. రైతులు శనివారం ఎల్లారెడ్డిపేట సీఐ వెంకటేష్ కు ఫిర్యాదు చేశారు. గత రెండు నెలల నుండి 40 మంది రైతుల పొలాల వద్ద గుర్తు తెలియని వ్యక్తులు వైరును దొంగిలించి మోటార్లను ఎత్తుకెళ్లి రైతులకు తీవ్రంగా నష్టం కలిగిస్తున్నారని సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య రైతులతో కలిసి ఫిర్యాదు చేశారు. తాజాగా గురువారం రాత్రి మూస్కంటి సుభాష్. కోల రాజిరెడ్డి కోల వెంకట్ రెడ్డి జెల్ల సురేష్ జెల్ల మహేందర్. ఇప్పపూల రాములు. రైతులకు సంబంధించిన విద్యుత్ సర్వీస్ వైర్లను కోసి ఎత్తుకెళ్లారు దీనితో రైతులకు 60 వేల రూపాయల వరకు నష్టం వాటిలిందని అన్నారు మరుసటి రోజు శుక్రవారం రాత్రి వంతడుపుల బాబు. నర్ర నర్సయ్య. సూర భాస్కర్ కు చెందిన వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్ పోలు నుండి మోటారు బోరు లోపల దించి ఉన్న లోతు వరకు వైర్లను కత్తిరించి ఎత్తుకెళ్లారు. వీటి విలువ సుమారు 30 వేల రూపాయలు ఉంటుందని రైతులు తెలిపారు. గత రెండు నెలల నుండి గుర్తు తెలియని వ్యక్తులు వరుస దొంగతనాలకు పాల్పడుతూ రైతులను ఇబ్బందికి గురి చేయడం మూలంగా ఎంతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. సిఐ వెంకటేష్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి వ్యవసాయ పొలాలను పరిశీలించి దొంగతనాలపై రైతులను అడిగి వివరాలు సేకరించారు,

## గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో 'దోస్త్' రెండో విడత ప్రవేశాలు ప్రారంభం..

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :**



తంగళ్లపల్లిలోని ప్రభుత్వ గిరిజన మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యాసంవత్సరానికి గాను 'దోస్త్' రెండో విడత ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ జయ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభమైన ఈ అడ్మిషన్ల ప్రక్రియ మే 25వ తేదీ వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన గిరిజన విద్యార్థినులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హత, ఆసక్తి గల విద్యార్థినులు నిర్ణీత గడువులోగా దోస్త్ వెబ్‌సైట్‌లో ఐడీ క్రియేట్ చేసుకుని, తదుపరి వివరాల కోసం కళాశాలలో సంప్రదించాలని సూచించారు. కళాశాలలో ఎంపీసీ, ఎంపీసీఎస్, బీజెడ్‌సీ , ఎంజెడ్‌సీ , బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్‌తో పాటు బీఏ (దీూ) గ్రూపుల్లో సీట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు . అడ్మిషన్లు మరియు ఇతర పూర్తి వివరాల కోసం 9985607074, 8008374874 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

# సిరిసిల్లకు అదనపు బస్సులు నడపాలి..

**లేకపోతే డిపో ముట్టడి తప్పదు..**

**బస్టాండ్ వద్ద బిఆర్ఎస్వి భారీ ధర్నా..**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**



హైదరాబాద్‌కు ప్రయాణించే సిరిసిల్ల ప్రజల సౌకర్యార్థం వెంటనే అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం సిరిసిల్ల బస్టాండు వద్ద బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరసనకారులు ప్రభుత్వం, ఆర్టీసీ అధికారుల వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ, సిరిసిల్ల నుంచి హైదరాబాద్‌కు సరిపడా బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల నిత్యం ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారని మండిపడ్డారు. ప్రతిరోజూ వేలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు వివిధ పనుల నిమిత్తం రాజధానికి ప్రయాణిస్తుంటారని, అయితే సరైన బస్సులు కల్పించడంలో ప్రస్తుత ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు.

?ముఖ్యంగా వేములవాడ నుంచి వచ్చే బస్సులు అక్కడే పూర్తిగా నిండిపోవడం వల్ల, సిరిసిల్ల వచ్చేసరికి స్థానిక ప్రయాణికులకు సీట్లు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల ప్రయాణికులు గంటల తరబడి బస్టాండ్‌లోనే వేచి చూడాల్సి వస్తోందని, ఒకవేళ బస్సు ఎక్కినా హైదరాబాద్ వరకు నాలుగు గంటల పాటు నిల్చునే ప్రయాణించాల్సి వస్తోందని, ఇది మహిళలు, వృద్ధులు, విద్యార్థులకు తీవ్రమైన ఇబ్బందిగా మారిందని అన్నారు.

మాజీ మంత్రి కేటీఆర్ పై ఉన్న రాజకీయ కక్ష సాధింపుతోనే సిరిసిల్ల నియోజకవర్గానికి అదనపు బస్సులు కేటాయించడం లేదనే బలమైన అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఉదయం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సిరిసిల్ల డిపో నుంచే నేరుగా హైదరాబాద్‌కు ప్రత్యేక బస్సు సర్వీసులు నడపాలని డిమాండ్ చేశారు. రాబోయే పది రోజులలోగా ఈ సమస్యను పరిష్కరించి అదనపు బస్సులు ఏర్పాటు చేయకపోతే, విద్యార్థి లోకాన్ని కలుపుకుని భారీ స్థాయిలో సిరిసిల్ల ఆర్టీసీ డిపో ముట్టడి కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు మట్టే శ్రీనివాస్, ఆరెల్లి వినయ్ కుమార్, సాదు శేఖర్, బాల్యాల ప్రవీణ్, ఎండి అజ్జు, లింగంపల్లి అబ్బి, పవన్, కోడం వెంకటేశం, అల్వాల లక్ష్మణ్, మాగంటి భాను, ధనుష్ రాజు, నరేష్, రాము తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేయాలి..

**-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :**

కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని వెంటనే ఆన్ లోడ్ చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన బస్తాలను వాహనాల ద్వారా మిల్లులకు, గోదాంలకు తరలించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు.

శనివారం ముస్తాబాద్ మండలం అవునూర్, గూడెం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, బందనకల్ లోని రత్నవి రైస్ మిల్, నామాపూర్ లోని శ్రీ ధనలక్ష్మి రైస్ మిల్, ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంను అదనపు కలెక్టర్ తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు, గోదాంలకు తరలించిన ధాన్యం హమాలీల సంఖ్యను పెంచుకుని అన్ లోడింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు. వాహనాలు వేగంగా అన్ లోడ్ చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అవసరం మేరకు వాహనాలు సమకూర్చాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. తనిఖీలో తహసీల్దార్ ఫారూఖ్, రెవెన్యూ అధికారులు, తదితరులు ఉన్నారు.

## పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ, నిబద్ధతతో ప్రజల మన్ననలు పొందాలి..



**-అదనపు ఎస్పీ చంద్రయ్య**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :**

పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ, నిబద్ధతతో ప్రజల మన్ననలు పొందాలి అని అదనపు ఎస్పీ చంద్రయ్య పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని పరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్, సివిల్ పోలీస్, హోమ్ గార్డ్ సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ విధి నిర్వహణతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించడం ఎంతో ముఖ్యమని, శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే విధులను సమర్థవంతంగా నిర్వహించగలమని అన్నారు . అందుకోసం ప్రతిరోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం లేదా వాకింగ్ చేయడాన్ని నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. అలాగే బయటి ఆహారాన్ని వీలైనంత వరకు తగ్గించి, క్రమం తప్పకుండా రెగ్యులర్ హెల్త్ చెకప్ చేయించుకోవాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు .

వారంతపు పరేడ్ల ప్రాముఖ్యతను వివరిస్తూ, ఈ వీక్లీ పరేడ్ ద్వారా సిబ్బందిలో క్రమశిక్షణ, ఐక్యత పెంపొందడంతో పాటు శారీరక దృఢత్వం మెరుగుపడుతుందన్నారు. సిబ్బంది అంతా బాధ్యతాయుతంగా పనిచేస్తూ పోలీస్ శాఖకు, అలాగే జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విధుల్లో గానీ, వ్యక్తిగతంగా గానీ సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే ఎప్పుడైనా తనను నేరుగా కలిసి తెలియజేయవచ్చని అన్నారు.ఈ పరేడ్ కార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సిఐ శ్రీనివాస్, ఆర్ఐ లు మధుకర్, రమేష్, ఆర్ఎస్.ఐ లు రాజు, శ్రవణ్ యాదవ్, శ్రీనివాస్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## ఎంపీడీవో కార్యాలయంలో ఇద్దరు ఉద్యోగులు చేరికలు

**బలగం టీవీ, బోయినిపల్లి;**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల ఎంపీడీవో కార్యాలయంలో శనివారం రోజున ఇద్దరు ఉద్యోగులు విధుల్లో చేరారు.మహమ్మద్ ఫయాజ్ హైస్కూల్ ఇల్లంతకుంట నుండి సీనియర్ సహాయకులుగా ప్రమోషన్ పై మరియు కుమారి రెడ్డి రాజుల భవాని (ఏ,ఇ) హౌసింగ్ ధర్మపురి మండలం జగిత్యాల జిల్లా నుండి బదిలీపై బోయినిపల్లి మండల ప్రజా

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పోరాటాలతోనే కేకే కమిటీ ఏర్పాటు..

**-జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (రిజిస్టర్డ్) నిరంతర పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం కేకే కమిటీని ఏర్పాటు చేసిందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్ అన్నారు.కేకే కమిటీ ఏర్పాటును హర్షిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపానికి శనివారం ఫోరం ప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వెంగళ శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన వారి సేవలను, త్యాగాలను గుర్తించి గౌరవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 679 జారీ చేస్తూ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కమిటీకి చైర్మన్‌గా ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, సభ్యులుగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డిలను ప్రభుత్వం నియమించిందని అన్నారు . ఈ కమిటీ ఎలాంటి కాలయాపన చేయకుండా ఉద్యమకారులను గుర్తించేందుకు తగిన విధివిధానాలను త్వరగా ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. కేవలం తూతూమంత్రంగా కాకుండా, పకడ్బందీగా పరిశీలన జరిపి అసలైన ఉద్యమకారులందరికీ న్యాయం చేయాలని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన అన్ని హామీలను తక్షణమే నెరవేర్చాలని అన్నారు .

ఉద్యమ సమయంలో కేవలం కేసులు ఎదుర్కొని జైలుకు వెళ్లిన వారినే కాకుండా, ఉద్యమం కోసం రాత్రింబవళ్లు శ్రమించి, కుటుంబాలను వదిలిపెట్టి ఆర్థికంగా సర్వస్వం నష్టపోయిన కుటుంబాలను కూడా ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యమంలో పాల్గొని, ప్రస్తుతం అనారోగ్యంతో మరియు ఆర్థిక ఇబ్బందులతో మరణించిన ఉద్యమకారుల కుటుంబాలకు కూడా ప్రభుత్వం అండగా నిలవాలని, వారికి దక్కాల్సిన గుర్తింపును అందించాలని కోరారు.?ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి కర్నె లక్ష్మి, ఉద్యమ నాయకురాళ్లు గుగులోతు రేణు, బైరి గోదావరి, ఎలగొండ మల్లేశ్వరి, జక్కని సుజాత, గోరింటాల లక్ష్మి, ఎక్కలుదేవి లావణ్య, బిల్లా లావణ్య, గోరింటల సుజాత, సబ్బని శాంత, మాడుగుల వనజ, ఉద్యమ నాయకులు మామిడాల రమణ, బింగి ఇజ్జగిరి, కొక్కుల ఆంజనేయులు, గుజ్జే దత్తాద్రి, తాటిపాముల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ-ఫార్మసీ విధానాన్ని రద్దు చేయాలి

**ఈ నెల 20న దేశవ్యాప్త మెడికల్ షాపుల బంద్**

**తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

దేశంలో రోగులకు ఆన్‌లైన్ ద్వారా మందులను విక్రయించే 'ఈ-ఫార్మసీ' విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విధానానికి నిరసనగా ఈ నెల 20వ తేదీన దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల ఒక రోజు బంద్‌కు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో రూపొందించిన బంద్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఫార్మా రంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న పలు సమస్యలపై కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఇప్పటికే అనేకమార్లు విజ్ఞప్తులు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ-ఫార్మసీ విక్రయాల వల్ల ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు పొంచి ఉందన్నారు. ఆధునిక సాంకేతికతను అడ్డుపెట్టుకుని, నకిలీ ప్రిస్క్రిప్షన్ల (వైద్యుల చిట్టీలు) ద్వారా ఆన్‌లైన్‌లో మందులు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని హెచ్చరించారు. దీనిపై ఫిర్యాదు చేసినా యంత్రాంగం స్పందించడం లేదని మండిపడ్డారు.

కోవిడ్ కాలంలో ఈ-ఫార్మసీల నిర్వహణకు జారీ చేసిన తాత్కాలిక నోటిఫికేషన్‌ను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, దేశంలో ఈ విధానాన్ని పూర్తిగా నిషేధించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ సంస్థలు ఇస్తున్న అనైతిక డిస్కౌంట్లను అరికట్టేందుకు సరికొత్త విధానాన్ని తీసుకురావాలన్నారు. మందుల దుకాణాల యజమానుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం




ఈనెల 20న చేపట్టే దేశవ్యాప్త బంద్‌ను వ్యాపారులంతా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి. రాజు, ట్రెజరర్ పి. కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో సీపీఐ వినూత్న నిరసన

**ఆటో ట్రాలీని తాళ్లతో లాగుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఆగ్రహం**

**బలగం టీవీ, గోదావరిఖని**



కేంద్ర ప్రభుత్వం మళ్లీ పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో కమ్యూనిస్టు నాయకులు వినూత్న నిరసన చేపట్టారు. శనివారం ప్రధాన చౌరస్తాలో సీపీఐ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో ఆటో ట్రాలీని తాళ్లతో లాగుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఐ నగర కార్యదర్శి కే. కనకరాజ్, 41వ డివిజన్ కార్పొరేటర్ మార్కపూరి సూర్య మాట్లాడుతూ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన బీజేపీ సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పొదుపు మంత్రం జపించిన కొద్ది రోజులకే పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి ప్రజలపై భారం మోపారని విమర్శించారు. ఇంధన ధరల పెరుగుదలతో నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి సామాన్య ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు దేశంలో చమురు, గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల ప్రభావం భారత్‌పై ఉండదని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ధరలు పెంచడం ప్రజలను మోసం చేసినట్లేనని ఆరోపించారు. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మాటేటి శంకర్, తొడుపునూరి రమేశ్ కుమార్, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వై. లెనిన్, నాయకులు గొడిశల నరేశ్, కరీం, చంద్రశేఖర్, సుధీర్, జగన్, ఆసాల నవీన్, కొమ్ము రాజయ్య తదితరులు పాల్గొన్నారు.